# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం 16-04-2024 సంపుటి: 17 సంచిక: 35 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదు అంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి మిగతా 2లో..

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే రాష్ట్రానికి జీవం : సీఎం రేవంత్ రెడ్డి



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.. నెక్లెస్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సీఎం సలహాదారు వెం నరేందర్ రెడ్డి, దానం నాగేందర్, విజయారెడ్డి ఉన్నారు. మిగతా 2లో..



2024 లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టోపై ప్రతిపక్షాలు ఆదివారం నాడు ఆరోపించాయి. ఎన్నికల పత్రంలో చేసిన వాగ్దానాలు 'అబద్ధాలతో నిండి ఉన్నాయి., అలాగే అవి అవిశ్వసనీయమైనవి అని ఆరోపించాయి. మేనిఫెస్టోలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని కాషాయ పార్టీ పట్టించుకోలేదని ఆరోపించారు వారు ఆరోపించారు. బీజేపీ మేనిఫెస్టోలో పేదలు, యువకులు, రైతులు, మహిళలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల పత్రాన్ని విడుదల చేస్తూ., తమ ప్రభుత్వం ఏకరూప పౌర నియమావళిని (యూసీసీ) అమలు చేస్తామని, ఏకకాలంలో ఎన్నికలు (ఒకే దేశం, ఒకే ఎన్నికలు) నిర్వహిస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు.

## వికసిత భారత్ నినాదంతో
# సంకల్ప్ పత్ర్

### బీజేపీ మేనిఫెస్టో విడుదల.. విడుదల చేసిన ప్రధాని మోదీ

దేశంలో మళ్లీ ఎన్డీయేనే అధికారంలోకి రావాలన్న సంకల్పంతో ఉన్న బీజేపీ.. మెజార్టీ లోక్ సభ స్థానాల్లో గెలుపే ధ్యేయంగా.. మోడీ గ్యారెంటీ %-% 2047 కల్లా వికసిత భారత్ నినాదంతో సంకల్ప్ పత్ర్ పేరుతో మెనిఫెస్టో విడుదల చేసింది. బీజేపీ కేంద్ర కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, హెూంమంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లు మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోను రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మందితో కూడిన కమిటీ రూపొందించింది. 15 లక్షల మంది నుంచి సేకరించిన సూచనలతో మేనిఫెస్టో రూపకల్పన జరిగినట్లు జేపీ నడ్డా తెలిపారు. వచ్చే ఐదేళ్లలో దేశానికి ఎలాంటి సేవ చేస్తామో ఈ మేనిఫెస్టోలో చెప్పామన్నారు.మేనిఫెస్టో విడుదలకు ముందు.. ప్రధాని మోదీ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మిగతా 2లో..



## 10 మందితో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల
# మరో జాబితా విడుదల

కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణగోపాల్ మరో 10 మందితో లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. హైదరాబాద్ శంషాబాద్‌లోని నోవోటెల్లో కాంగ్రెస్ నేతల సమావేశంలో ఆయన పలు రాష్ట్రాల్లోని ఎంపీ స్థానాలకు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నుంచి పోటీ చేయనున్న ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం మేరకు.. ఢిల్లీలో 3 స్థానాలకు, పంజాబ్ లో 6 స్థానాలకు, ఉత్తరప్రదేశ్‌లో ఒక స్థానంకు మొత్తంగా 10 స్థానాలకు పార్లమెంట్ అభ్యర్థులను కేసీ వేణగోపాల్ ప్రకటించారు. దీంతో పాటుగా ఒడిశాలో 75 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులకు పేర్లను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణగోపాల్ వెల్లడించారు. త్వరలోనే రాష్ట్రంలో పెండింగ్ ఎంపీ స్థానాలకు కాంగ్రెస్ అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటించనుంది.

## దేశం రాహుల్ గాంధీని సీరియస్‌గా తీసుకోవడం లేదు

**రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై పీఎం మోడీ ఫైర్**



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరోసారి ప్రధాని నరేంద్రమోడీ ఫైర్ అయ్యారు. ఒకే స్ట్రోక్‌తో దేశంతో పేదరికాన్ని నిర్మూలిస్తామని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం స్పందించిన ప్రధాని మోడీ..ఆయనను "రాజ మాంత్రికుడు" అని ఎద్దేవా చేశారు. దేశం రాహుల్ గాంధీని సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు. మధ్యప్రదేశ్ హెూషంగాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని పిపారియాలో ఆదివారం ప్రధాని మోడీ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రతిపక్ష ఇండియా కూటమిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. వారు దేశాన్ని రక్షించలేరని అన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ ఎప్పుడూ మిగతా 2లో..

## శ్రీరామ నవమి వేడుకలకు సిద్ధమవుతున్న అయోధ్య..




శ్రీరామ నవమి వేడుకలకు దేశంలోని ప్రముఖ ఆలయాలు, క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తామవుతున్నాయి. శ్రీరాముడి కళ్యాణ ఏర్పాటకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రామనవమికి కేవలం మిగతా 2లో..

## కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో బీజేపీకి ఓటు వేస్తే
# మళ్లీ మోసపోతాం

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**



సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 16న మాజీ సీఎం కేసీఆర్ కేసీఆర్ సభ నిర్వహించే సభ స్థలిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు. జనసమీకరణ, ఏర్పాట్లపై స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు హరీష్ రావు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీజేపీ తమ అధికారం కాపాడుకోవటం కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయని, కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో బీజేపీకి ఓటు వేస్తే మళ్లీ మోసపోతామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేసేలా పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిన హామీలు గుర్తు వచ్చేలా రైతులు, యువకులు, మహిళలు, గొల్ల కురుమలు రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు రాయాలన్నారు హరీష్ రావు.కేసీఆర్ ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతుబంధు, రైతుబీమా, మిసన్ కాకతీయ వంటి పథకాలు తీసుకొచ్చి రైతులకు అండగా నిలబడ్డారని, కాంగ్రెస్ మిగతా 2లో..



## ఇజ్రాయెల్‌పై రెండు వందలకుపైగా
## డ్రోన్స్, మిస్సైల్స్‌తో
# ఇరాన్ దాడి

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు చేయడం స్టార్ట్ చేసింది. శనివారం నాడు అర్ధ రాత్రి దాదాపు రెండు వందలకు పైగా డ్రోన్స్, మిస్సైల్స్‌ను ఇరాన్ ప్రయోగించింది. దీంతో, రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతుంది. ఇక, ఇరాన్ దాడులను ఎదుర్కొనేందుకు తాము రెడీగా ఉన్నామని ఇప్పటికే ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి ప్రకటించారు. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతుగా ఉంది. అయితే, శనివారం నాడు అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్‌పై డ్రోన్స్, మిస్సైల్స్‌ను మిగతా 2లో..

## పార్లమెంట్ ఎన్నికల కోసం దేశ ప్రజల ముందు మేనిఫెస్టోను పెట్టాం

**తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి**



వికసిత్ భారత్ పేరుతో బీజేపీ సంకల్ప్ పత్రం ఈరోజు విడుదల చేశామని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల కోసం దేశ ప్రజల ముందు మేనిఫెస్టోను పెట్టామని, దేశ కళ్యాణం, దేశ హితం కోసం మేము మేనిఫెస్టో ప్రవేశ పెట్టామన్నారు. పేదలు, మహిళలు, యువత, రైతులకు సంబంధించిన ప్రధాన అంశాలను మేనిఫెస్టోలో పెట్టామని, ముఖ్యంగా ఈ నాలుగు అంశాలపైనా రాబోయే ఐదేళ్లు పని చేస్తామన్నారు. రాబోయే ఐదేళ్ల పాటు ఉచిత రేషన్ బియ్యం ఇస్తామని సంకల్ప పత్రంలో పెట్టామని, ఆయుష్మాన్ భారత్ ను పొడగించాం.. ఇది పెద్ద నిర్ణయమన్నారు. తక్కువ ధరకు మెడిసిన్స్ అందించే స్కీమ్ ను తీసుకువస్తామని, గత పదేళ్లుగా నాలుగు కోట్ల ఇళ్లు కట్టాం.. రాబోయే ఐదేళ్లల్లో మూడు కోట్ల ఇల్లు కట్టాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా..'ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం లాంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలను మరింతగా అభివృద్ధి చేయనున్నాం.. మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా సాధికారత కల్పిస్తాం.. అన్ని రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు జరుగుతున్నాయి.. వాటిని పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం.. పోస్ట్ ఆఫీస్ లను సోషల్ సెక్యూరిటీ కేంద్రాలుగా మారుస్తాం.. రాబోయే రోజుల్లో పోస్ట్ ఆఫీస్లు స్మాల్ బ్యాంక్స్ లాగా చేస్తాం.. బ్లూ రెవల్యూషన్ కింద ప్రపంచ దేశాలకు ఫిష్ ప్రోడక్ట్స్ ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటాం.. గిగ్ వర్కర్స్, ఆటో, ట్రక్ కార్మికులకు ఇప్పటి వరకు ఎటువంటి చట్టబద్ధమైన విధానాలు లేవు.. గిగ్ వర్కర్లకు వాళ్ల పిల్లలకి ఈ %-% శ్రామ్ కింద రిజిస్టర్ చేసి వారికి విద్యా వైద్య సహాయం చేస్తాం.. ట్రైబల్ మినిస్ట్రీకి కు నిధులు పెంచుతాం..ట్రైబల్ రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తాం.' అని కిషన్ రెడ్డి అన్నారు.

## ఈ పది సంవత్సరాల్లో దళారీ వ్యవస్థ
# లేకుండా చేశాం

**బీజేపీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్**

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు ఎంపీగా ఉంది ఇక్కడి ప్రజలకు బీబీ పాటిల్ సేవలు అందించారన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ స్వేచ్ఛ ఇవ్వకపోయినా పని చేసిన వ్యక్తి బీబీ పాటిల్ అని ఆయన అన్నారు. ఇప్పుడు బీజేపీలో పూర్తి స్వేచ్ఛ ఉంటుంది కాబట్టి ఇంకా ఎక్కువ సేవలు చేయడానికి అవకాశం ఉంటుందని, ఈ రోజు ప్రధాని నరేంద్ర మోడీ సంకల్ప పత్రం విడుదల చేశారన్నారు. రాబోయే రోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేయబోతున్నమో అందులో చెప్పారన్నారు. గత పది సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిజెపి ప్రభుత్వం చేసిందని మిగతా 2లో..



## విజయ సంకల్ప అభియాన్ పేరుతో
# ఇంటి ఇంటికి బీజేపీ

విజయ సంకల్ప అభియాన్ పేరుతో ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమమన్నారు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు. ఇవాళ ఆయన మాట్లాడుతూ.. మొదటి విడతగా ఈ నెల 15, 16వ తేదీల్లో ఉంటుందని, బూత్ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు ఇందులో భాగస్వామ్యం అవుతారన్నారు. హైదర్ గూడ ముత్యాల బాగ్ పోలింగ్ బూత్ 26 లో కిషన్ రెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. జ్యోతీ నగర్ %-% కరీం నగర్ లో బండి సంజయ్, నారాయణపేట లో డీకే అరుణ, మేడ్చల్ %-% ఈటెల రాజేందర్, ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి సంకల్ప పత్రం ఇచ్చి%ొ% స్టికర్ అంటిస్తామని ఆయన వెల్లడించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మిగతా 2లో..



# సంపాదకీయం

## ఒకరేమో సానుభూతి.. మరొకరేమో పార్టీ హవా?

మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురువుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అభ్యర్థిగా ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను పార్టీలోకి తీసుకొని బిజెపి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ముగ్గురు కూడా నియోజకవర్గానికి పాత కాపులే కావడంతో పోటీ ఆసక్తి గొల్పుతున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారు కావడంతో ఎన్నిక ఆసక్తి కలిగిస్తున్నది. అయితే హబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీల ఆందోళన ప్రధాన పార్టీల అభ్యర్థులను కలవరపెడుతున్నది. అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్న తమను పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈసారి కూడా అవకాశం ఇవ్వలేదంటూ ఆదివాసీలు ఆందోళన చేపడుతున్నారు. మూడు ప్రధాన పార్టీ లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టికెట్లు కట్టబెట్టాయని ఆరోపిస్తున్నారు. ఈసారి తాము ఎన్నికల బరిలో నిలుస్తామని చెబుతున్నారు. ఈ పరిణామం రాజకీయ పార్టీలను కలవరపరుస్తున్నది. నియోజకవర్గం లో దాదాపుగా నాలుగు లక్షల ఓట్లు ఆదివాసీలవే ఉంటాయని చె బుతున్నారు. ఇప్పటికే కొందరు ఆదివాసీ నేతలు ఎన్నికల రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో మద్దతు కూడగడుతున్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబం ధం లేకుండా ఎన్నికల బరిలో దిగుతామని చెబుతున్నారు. ఆదివాసీలు తెరమీదకు రావడంతో పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎన్నికల నాటికి ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూడాల్సి ఉంది. 2009, 2014, 2019లో మూడుసార్లు జ రిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కోసారి ఎన్నికయ్యా రు. మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థిత్వాలు తేలడంతో పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు అసెంబ్లీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటలుగా ఉన్న ఈ నియోజకవర్గాల్లో తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ జెండా పాతింది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రెండుసార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. హబూబాబాద్ పార్లమెంటుకు 2009లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపిగా ఎన్నికయ్యారు. కేంద్రంలో ఏర్పడ్డ యుపిఎ-2 లో బలరాం నాయక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాం గ్రెస్ ద్వారా తెలంగాణ కోసం ఉద్యమించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన త ర్వాత తొలిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి టిఆర్ఎస్ విజయం దక్కించుకున్నది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రొఫెసర్ సీతా రాం నాయక్ విజయం సాధించారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపి సీతారాం నాయక్‌ను కాదని, టిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితను అధిష్ఠానం బరిలోకి దించింది. అప్పటికే రాష్ట్రంలో టిఆర్ఎస్ హవా ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై ఆమె విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బలరాం నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి కవిత, బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్ బిజెపి నుంచి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. మూడు ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు వ్యక్తులే ఈసారి మళ్లీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు. ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఇన్చార్జిగా ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత కూడా తన ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ నుంచి నేతలు ఫిరాయిస్తున్నా కేడర్‌తో మమేకం అవుతున్నారు. బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ కూడా పార్టీ శ్రేణులు కలుపుకొని ప్రచారంలో పాల్గొంటున్నారు. ముగ్గురికి కూడా నియోజకవర్గంలో పట్టు ఉన్నప్పటికీ ఎవరికి వారే తమ పట్టును మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు కూడా గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. ఒకరేమో సానుభూతి.. మరొకరేమో పార్టీ హవా? ఇంకొకరేమో బలీయమైన కేడర్ ఉందనే నమ్మకంతో ధీమాతో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలో ఆరుచోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇది కూడా తనకు ప్లస్ అవుతుందని ఆయన భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థి సీతా రాం నాయక్ మాత్రం ప్రధాని మోడీ హవాను నమ్ముకున్నారు. గతంలో టిఆర్ఎస్ ఎంపిగా పనిచేసినందున అప్పటి కేడర్ కూడా తనకు ఈ ఎన్నికల్లో సహకరిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నందున లాభిస్తుందని బిజెపి అంచనా వేస్తున్నది. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మాత్రం క్షేత్ర స్థాయిలో బలంగా ఉన్న కేడర్‌ను నమ్ముకుంటున్నది.


ఇజ్రాయెల్‌పై రెండు వందలకుపైగా

డ్రోన్స్, మిస్సైల్స్‌తో

## ఇరాన్ దాడి

మొదటిపేజీ తరువాయి..

ప్రయోగించినట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ తెలిపింది. ఇక, ఈ డ్రోన్స్ ఇజ్రాయెల్ గగనతలంలోకి రాగానే సైరన్ శబ్ధంతో అట్టుడుకుపోతుంది. అయితే, వీటిల్లో కొన్నింటిని సిరియా లేదా జోర్డాన్ మీదుగా ఇజ్రాయెల్ కూల్చి వేసినట్లు తెలుస్తుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్, ఇరాక్ తమ గగనతలాన్ని క్లోజ్ చేశాయి. ఈ క్రమంలో సిరియా, జోర్డాన్ తమ వైమానిక దళాలను అలర్ట్ చేశాయి. ఇరాన్‌లో డ్రోన్ దాడుల్లో ఒక బాలిక గాయపడినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ నుంచి వచ్చే డ్రోన్స్ ఇజ్రాయెల్‌కు రావడానికి గంటల కొద్దీ సమయం పడుతుందిని వాటిని ఎదుర్కొనేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహ సైన్యం ప్రకటించింది. మరోవైపు.. అలాగే, ఇజ్రాయెల్ కు సమీపంగా క్షిపణి విధ్యంసక యుద్ధ నౌకలను ఆమెరికా మోహరించింది. ఇదిలా ఉంటే ఇజ్రాయిల్‌కి మిత్రదేశం అమెరికా షాక్ ఇచ్చింది. ఇరాన్‌పై ఎదురుదాడికి ఇజ్రాయిల్ దిగితే, దాంట్లో మేము పాల్గొనమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూకు స్పష్టం చేసినట్లు సీఎన్ఎన్, వాల్ స్ట్రీట్ జర్నల్ ఆదివారం నివేదించాయి. ఇజ్రాయిల్ తదుపరి ప్రతిస్పందన అనవసరమని బైడెన్ సూచించనట్లు తెలిపాయి. వైట్ హౌస్ యొక్క అత్యున్నత జాతీయ భద్రతా ప్రతినిధి జాన్ కిర్బీ ఆదివారం మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ తనను తాను రక్షించుకోవడానికి అమెరికా సాయం చేస్తుంది, అయితే ఇరాన్‌తో యుద్ధాన్ని కోరుకోవడం లేదని అన్నారు. మేము మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను కోరుకోమని చెప్పారు.



# వికసిత భారత్ నినాదంతో సంకల్ప్ పత్ర్

మొదటిపేజీ తరువాయి..




ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. సంకల్ప్ పత్ర్ మేనిఫెస్టోలో యువకులు, మహిళలు, పేదలు, రైతుల అభివృద్ధికి పెద్దపీట వేసింది బీజేపీ. ముఖ్యంగా రైతులు, పేదలకు ప్రాధాన్యతనిచ్చింది. సామాజిక న్యాయం, సాంస్కృతి, జాతీయవాద అంశాలను కూడా మేనిఫెస్టోలో చేర్చింది. 2019లో సంకల్ప పత్రం పేరిట విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను బీజేపీ ఎలా అమలు చేసిందో ఈ మేనిఫెస్టోలో వివరించింది. గడిచిన పదేళ్లకాలంలో బీజేపీ సాధించిన విజయాలపై కరపత్రాన్ని విడుదల చేసింది. 25 కోట్ల భారతీయులను పేదరికం నుంచి బయటికి తీసుకురావడంతో పాటు.. దేశాన్ని ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దినట్లు చెప్పింది బీజేపీ. ఆర్టికల్ 370 రద్దుతో జమ్ముకశ్మీర్ లో శాంతిని నెలకొల్పడం, అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట, చంద్రుడి దక్షిధృవంపై కాలుమోపడం, సౌభాగ్య యోజన కింద 100 శాతం ఇళ్లకు విద్యుత్ కనెక్షన్, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత, 4 కోట్ల మందికి పైగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు, 11.8 కోట్ల గృహాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా సురక్షిత తాగు నీటి నల్లా కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, పీఎం కిసాన్ సమృద్ధి యోజన ద్వారా 11 కోట్ల పైగా రైతులకు ఏడాదికి రూ. 6 వేలు ఆర్థిక సహాయం, పీఎం ఉజ్వల యోజన ద్వారా 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 37 కోట్ల లబ్ధిదారులకు ఆరోగ్య బీమా, పీఎం స్వనిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు చేయూత, జన్ దన్ ఖాతాల ద్వారా 51 కోట్ల మందికి బ్యాంకింగ్ సేవలు అందించినట్లు తెలిపింది.

## దేశం రాహుల్ గాంధీని సీరియస్‌గా తీసుకోవడం లేదు

మొదటిపేజీ తరువాయి..

అవమానించలేదని, కానీ బీజేపీ ప్రభుత్వం ఆయనను గౌరవించిందని మోడీ చెప్పారు. "ఒకే దెబ్బతో పేదరికాన్ని నిర్మూలిస్తానని కాంగ్రెస్ షెహజాదా చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పిస్తున్నాయి. ఈ రాజమాంత్రికుడు ఇన్ని సంవత్సరాలు ఎక్కడ ఉన్నాడు..? అతని నానమ్మ(ఇందిరాగాంధీ) 50 ఏళ్ల క్రితం గరీబీ హఠావో నినాదాన్ని ఇచ్చారు" అని రాహుల్ గాంధీ పేరు చెప్పకుండా ప్రధాని మోదీ విమర్శించారు. 2014కి ముందు పదేళ్లు రిమోట్ కంట్రోల్ ప్రభుత్వాన్ని నడిపించారని, ఇప్పుడు మాత్రం మంత్రదండం దొరికిందా..? అని ప్రశ్నించారు. సీపీఎం మేనిఫెస్టోను ప్రస్తావిస్తూ, పార్టీ పేరు చెప్పకుండా ఇండియా కూటమిలోని ఓ పార్టీ అణు నిరాయుధీకరణకు పిలుపునిచ్చిందని అన్నారు. బలపడలేని పార్టీ దేశాన్ని బలోపేతం చేస్తుందా..? అని మోడీ ప్రశ్నించారు. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు తమ మేనిఫెస్టోలో ప్రమాదకరమైన హామీలను చేశాయని ఆరోపించారు. మనదేశాన్ని రక్షించుకోవడానికి అణ్వాయుధాలు ఉండాలి, లేకపోతే భారతదేశాన్ని రక్షించలేరు అని అన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ పుకార్లను పుట్టిస్తోందని ఆయన మండిపడ్డారు. భారత రాజ్యాంగం వల్లే మోడీ ఈ స్థాయికి చేరుకున్నారని అన్నారు. ఆదివాసీలను కాంగ్రెస్ ఎప్పుడూ గుర్తించలేదని కానీ బీజేపీ ప్రభుత్వం వారిని గౌరవించిందని చెప్పారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఓ గిరిజన కుటుంబానికి చెందిన బిడ్డ దేశానికి రాష్ట్రపతి అయిందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ విధించిందని, రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టానుసారం రద్దు చేసిందని ప్రధాని అన్నారు. రామ మందిరాన్ని నిర్మిస్తే, కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు చేస్తే దేశం మంటల్లో కూరుకుపోతుందని గతంలో వారు ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. దేశంలో 140 కోట్ల మంది ప్రజల ప్రేమ ఉందని చెప్పారు. దేశం ఏ వైపు ప్రయాణించాలో ఇండియా కూటమి నిర్ణయించుకోలేకపోతుందని విమర్శించారు.

## శ్రీరామ నవమి వేడుకలకు సిద్ధమవుతున్న అయోధ్య..

మొదటిపేజీ తరువాయి..

రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అయోధ్యకు రాములోరి భక్తులు అప్పుడే తరలివస్తున్నారు. అయితే జనవరిలో బాల రాముడి ప్రతిష్టాపన కార్యక్రమం కంటే పెద్దగా జరుగబోతుండటంతో భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉంది. అయితే సూర్య కిరణాలు నవమి రోజున బాల రాముడి నుదుటిపై పడుతాయి. ఈ అపూర్వ ఘట్టం శ్రీరామ నవమి రోజున అయోధ్యంలో కనిపించనుంది. దీంతో భక్తులు భారీగా తరలివచ్చే అకవాశం ఉంది. ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్న శ్రీరామనవమి వేడుకల కోసం పోలీసు అధికారులు 24 గంటల పాటు షిఫ్టులు పనిచేయనున్నారు. సుమారు 25 లక్షల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డీఎస్ మిశ్రా తెలిపారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులను ఏర్పాటుచేయాలని, అన్ని ఆస్పత్రులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. 12 చోట్ల తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటికి అవసరమైన అన్ని మందులు, సౌకర్యాలు కల్పిస్తామమని వైద్యశాఖ అధికారులు తెలిపారు. రద్దీ నియంత్రణ, భక్తుల సౌలభ్యం కోసం అయోధ్యతో పాటు ఆలయ గర్భగుడి నుంచి ప్రత్యక్ష ప్రసారం చేసే హెూల్డింగ్, పార్కింగ్ ప్రాంతాల్లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. 24ఐ7 తేదీల్లో ఆలయ ప్రాంగణం, మేళా ప్రాంతంలో భద్రతా సిబ్బంది విధులు నిర్వహిస్తారు. 24 గంటలూ ఆ ప్రాంతమంతా సీసీటీవీ కవరేజీ ఉంటుంది. భక్తుల కదలికలను పర్యవేక్షించడానికి, ట్రాఫిక్ నియంత్రణకు, రద్దీ అంచనాకు వీటిని ఉపయోగించాలి' అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. అయోధ్య అంతటా 24 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేశామని, అంబేద్కర్ నగర్, సుల్తాన్పూర్, బారాబంకీ జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన కెమెరాలను పర్యవేక్షిస్తామని తెలిపారు.



# ఈ పది సంవత్సరాల్లో దళారీ వ్యవస్థ లేకుండా చేశాం

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'ముస్లిం మహిళలకు భారంగా మారిన ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసింది కూడా మోది ప్రభుత్వమే.. వందల ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిరాన్ని నిర్మించారు.. ఇప్పుడు అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో సంచల నిర్ణయాలు తీసుకోబోతున్నాము.. ఈ పది సంవత్సరాల్లో దళారీ వ్యవస్థ లేకుండా చేశాడు.. నేరుగా లబ్ధి దారుల ఖాతాలో నగదు జమ చేసిన ఘనత మోడీది.. గతంలో డబుల్ బెడ్రూం పేరుతో కెసిఆర్ ఓట్లు దండుకుని మోసం చేశాడు.. ఉత్తర్ ప్రదేశ్ లో యోగి అధిత్తనాథ్ పేద ప్రజలకు 60 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చాడు.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ తో పాటు అదనంగా యోగి రెండు కిలోల బియ్యం అందిస్తున్నాడు.. ఉత్తర్ ప్రదేశ్ లో మాఫియా, రౌడియిజం పై ఉక్కు పాదం మోపింది బిజెపి ప్రభుత్వం.. ఉత్తర్ ప్రదేశ్ అభివృద్ధి చూసిన తెలంగాణ ప్రజలు ఇక్కడ కూడా బిజెపి ప్రభుత్వం కోరుకుంటున్నారు.. దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇళ్లు కట్టించిన ఘనత ప్రధాని మోడీ.. గతంలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వకపోతే ఓట్లు కూడా అడగను అన్నాడు.. ప్రజను మభ్య పెట్టి కెసిఆర్ మోసం చేశాడు.. మాటల మాంత్రికుడు..మాయల ఫకీరు కేసీఆర్.. మాట తప్పితే తల నరుక్కుంటా అన్నాడు కేసీఆర్.. కేసీఆర్ తప్పిన మాటలకు ఎన్ని సార్లు తల నరుక్కోవాల్సివస్తుందో ఆలోచించండి..' అని ఆయన వ్యాఖ్యానించారు.



## బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్

తొగుట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)

తొగుట ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో తొగుట మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన %దీ=చా%, పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 20 మంది యువ నాయకులు చేరడం జరిగింది. తదనంతరం బి ఎస్పి తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాజు, ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరిని సాధారణంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జీడిపల్లి స్వామి, సుధాకర్, బాబు, జీడిపల్లి శేఖర్, దుబాసి ప్రశాంత్, జీడిపల్లి రాజమల్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు



## అంబేద్కర్ రాజ్యాంగంతోనే రాష్ట్రానికి జీవం : సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అట్టుడుగు వర్గాలతో పాటు మహిళా సాధికారతకై కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తు కోసం ఆయన ముందుచూపుతో



రాజ్యాంగాన్ని రచించి.. భావితరాలకు మంచి మార్గాన్ని చూపారని, అందరికీ ఆయన స్పూర్తే ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగమే రాష్ట్రానికి జీవం పోసిందని గుర్తుచేసుకున్నారు. రాజ్యాంగ స్పూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై కృషి చేస్తుందని తెలిపారు.

## పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

వేడుకల్లో పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టే బోధించు, సమీకరించు, పోరాడు అనే స్పూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏళ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కెసిఆర్ గారి నాయకత్వంలో కొనసాగించామన్నారు. ప్రజా పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పది సంవత్సరాలు మా ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు. విద్యతోనే వికాసం వస్తుంది, వికాసంతోనే ప్రగతి వస్తుంది, ప్రగతి తోనే సమానత్వం వస్తుంది అన్న ఆయన ఆలోచనతో 1022 గురుకులాలు పెట్టుకున్నామన్నారు. వీటినుంచి బయటకు వచ్చిన లక్షల పదిమంది భవిష్యత్తు తెలంగాణ పౌరులు ఈరోజు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో



చదువుతున్నారని తెలిపారు. 125 సీట్ల ప్రపంచంలో ప్రపంచంలోనే అతిపెద్దదైన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. మేము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అనే మాటను కేసీఆర్ చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం అది కేసిఆర్ కే సాధ్యమైందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా%ఙా% అవన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవే అని క్లారిటీ ఇచ్చారు. కొలంబియా యూనివర్సిటీలో ఆయనకు ఇచ్చిన ఘనమైన నివాళి మనమందరం గుర్తు తెచ్చుకోవాలన్నారు. సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్పూర్త కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదు అంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు.

విజయ సంకల్ప అభియాన్ పేరుతో

## ఇంటి ఇంటికి బీజేపీ

మొదటిపేజీ తరువాయి..

జానారెడ్డి కుటుంబాల నుంచి రాజకీయంగా విముక్తికావాలని కోరుకుంటున్న ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారన్నారు. బీజేపీఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం అన్నారు. ఇప్పటికే ఆ కుటుంబాలకు అయిదు ఎమ్మెల్యే పదవులు, రెండు మంత్రి పదవులు ఉన్నా ఎంపీ కావాలనుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. పదవుల కోసం తప్ప ఏనాడు ప్రజలకోసం వారు ఆలోచించడంలేదన్నారు. కరవుతో పంటలు ఎండిపోతున్నా ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఏనాడో పూర్తి కావాల్సిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేయకుండా అడ్డుకున్నది ఎవరో చెప్పాలని మంత్రులను ప్రశ్నించారు. ఏముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల్లో అమలు చేసింది ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఇంకా చేయలేదని ఆరోపించారు. ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా కేంద్రం నిధులు ఇస్తుందని.. అందుకే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో బీజేపీకి ఓటు వేస్తే

## మళ్లీ మోసపోతాం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల పరిస్థితి తిరోగమనం దిశగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో వేల ఎకరాల్లో పంట ఎండిపోతోంది%ఔ %రైతులు తమ వరి ధాన్యాన్ని తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని, రైతు పండించిన పంటకు బోనస్ ఇచ్చేలా ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొస్తాం. అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామన్నారు హరీష్ రావు. ్యారెంటీల్లోని హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గ్యారంటీగా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, పంట బోనస్ ఇచ్చిన తర్వాతే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ మెజార్టీ ఎంపీ సీట్లు గెలిస్తే రాష్ట్రం కోసం ఢిల్లీలో పోరాడతామని చెప్పారు. బీఆర్ఎస్ ఎక్కువ ఎంపీ సీట్లు గెలుస్తేనే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా వరల్డ్ నాలెడ్జ్ డే కార్యక్రమం

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

నేరడిగొండ ఏప్రిల్14( ప్రజాజ్యోతి) :





అంబేద్కర్ 133 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అంబేద్కర్ యువజన సంఘల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు, ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ లు పాల్గొని తమ తమ సందేశాలను ఇవ్వడం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు.అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ చేసిన అధ్యయనాలకు అంశాలకు ముగ్ధులై మహారాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా 14వ తేదీని జాతీయ జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది, అనంతరం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14 ను అంతర్జాతీయ జ్ఞాన దినోత్సవంగా ( వరల్డ్ నాలెడ్జ్ డే)గా జరుపుకుంటున్నారు అని ఇంతటి మహోన్నతమైన వ్యక్తి మన భారతదేశానికి దొరకడం మన అదృష్టంగా భావిస్తూ వారి ఉపన్యా సాలను వారి అధ్యయనాలను వారి రచనలను నిరంతరం అధ్యయనం చేయాలని యువతను కోరారు.ఆడే గజేందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతిని భారతదేశంలో కుల ఆధారిత వివక్ష సామాజిక అసమానతల నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అయన సేవలను స్మరించుకోవడానికి అంబేద్కర్ జయంతి జరుపుకుంటామని,భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషిని, అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన అవిశ్రాంత వాదాన్ని గౌరవించే సందర్భమిది, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరుగుతున్న పోరాటానికి గుర్తుగా పనిచేస్తుందని , మరింత సమగ్రమైన న్యాయమైన సమాజాన్ని సృష్టించే తన ముందు చూపును కొనసాగించడానికి ప్రజలు యువతకు స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ.. మండలంలోని యువతలో స్ఫూర్తి నింపేందుకు వేల సంవత్సరాలుగా బానిసలుగా గడిపిన జీవితాల నుండి బానిస సంకెళ్ళను రాజ్యాంగం అనే (సంవిధాన్ ) ద్వారా విముక్తి కలిగించారు, మనం తినే ప్రతి మెతుకు వెనకాల ఆ మహనీయుని త్యాగ ఫలమే ఉందని నేడు పంచాయితీ వార్డ్ మెంబర్ నుండి భారత రాష్ట్రపతి వరకు పదవులు అనుభవిస్తున్నామంటే, ఆ మహనీయుని నిద్రలేని రాత్రుల త్యాగఫలము, స్త్రీలకు ఆస్తులలో సమాన హక్కులు, కుల,వర్ణ, లింగ, మత, ప్రాంత భేదం లేకుండా అందరికి విద్య, వైద్యం, అందించి అత్యంత విలువైన ఓటు హక్కును ప్రసాదించి, అని ఆయన సేవలను కొనియడుతు అంబేద్కర్ జయంతి గొప్ప భారతీయ నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు గౌరవ సూచకంగా మాత్రమే జరుపబడదు, దేశంలోని యువతను ఈ ఉన్నత విద్యావంతుల వలె వారి కృత నిశ్చయంతో వారి వారి కార్యాలను నిర్వహించడానికి నిశ్చయించుకునేలా ఆదర్శవంతమైన జీవితానికి తన రచనలు ఎంతో ఉపయోగపడతాయని ఈ జయంతి సందర్భంగా వారి రచనలను అధ్యయనం చేస్తూ, చేయాలని జయంతి వేడుకలను ఒక పండగ వాతావరణంలో జరుపుకుంటుండడం అదే వారికి ఇచ్చే గొప్ప పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ప్రజా,యువజన, మైనార్టీ, ఉపాధ్యాయ, లెక్చరర్ల, సంఘాలు ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొని అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం జరుపుకున్నామని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు.



## నిర్మల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ. జయంతి వేడుకలు.



నిర్మల్ ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత. భారతరత్న. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. బోధిసత్వ పరమ పూజ్య బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133. వ. జయంతి వేడుకలనుఘనంగా



నిర్వహించారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ లో గౌతమ బుద్ధుడు. అంబేద్కర్ పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల జెండా. నీలి జెండాలను ఎగురవేశారు. పంచశీల ప్రార్థన చేశారు. నిర్మల్ బుద్ధ విహార నుండి భారీ బైక్ ర్యాలీ నీ అంబేద్కర్ చౌక్ మినీ ట్యాంకుబండ్ వరకుతీశారు. ఈ యొక్క ర్యాలీలో అంబేద్కర్ పాటలతో నృత్యం చేస్తూ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల నీలి జెండాలను ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దరువు భోజన్న కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు కుంటోళ్ల వెంకటస్వామి. బత్తుల రంజిత్ కుమార్. కత్తి నవీన్. జైల లింగయ్య. దామ భూమేష్.బొడ్డు లక్ష్మణ్. పడి గెల రాజేశ్వర్. డి రాములు ,ఎలుమల రాజేశ్వర్. ముడుసు సత్యనారాయణ. నిగులాపు సంజీవ్.

## బిజెపి పార్టీకి పలువురి రాజీనామా



నేరడిగొండ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :

జిల్లా భారతీయ జనతా పార్టీలో కన్వీనర్ ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల, ఎవరిని సంప్రదించకుండా ఒంటెద్దు పోకోడలకు పోతుండడం వల్ల గత 15 సంవత్సరాల నుండి క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తూ ఉన్నామని, మండలంలో జరిగే ఎటువంటి కార్యక్రమాలకు మాకు తెలియకుండా జరుగుతున్నాయి,మా ఆత్మగౌరవం దెబ్బతిన కుండా ఆదివారం పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు వివిధ హోదాలకు రాజీనామా చేస్తున్నామని గంధం నవీన్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, తోడుశమ్ శంకర్ బిజెపి ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సోసైయ్య హీరా సింగ్ బిజెపి మండల అధ్యక్షుడు, సోలంకి ప్రశాంత్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు పేర్కొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం





మందమర్రి , ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మందమర్రి ఏరియా జిఎం ఎ. మనోహర్ అన్నారు. మందమర్రి అంబేద్కర్ గ్రీన్ పార్క్ లో ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన సింగరేణి ఎస్సీ, ఎస్టీ నాయకులు, ఉద్యోగులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఈఆర్ క్లబ్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. అంబేద్కర్ మన దేశానికే కాక ప్రపంచమంతటికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. భారతదేశంలో ఉన్న పేదవారికి బడుగు బలహీన వర్గాలకు ఆయన దేవుడు అని కొనియాడారు. అనంతరం సింగరేణి హై స్కూల్ విద్యార్థులకు రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.రాజేశ్వర్ రెడ్డి ఎస్ఓ టు జిఎం, ప్రోగ్రాం కన్వీనర్ ప్రెసిడెంట్ ఆఫ్ ది ఫంక్షన్, అక్బర్ అలీ బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, ఎస్ రమేష్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కే మైత్రేయ బంధు డివైపిఎం, ఎస్సీ ఎంప్లాయిస్ లైసెన్ ఆఫీసర్, జి బాబు, ఎస్టి ఎంప్లాయిస్ లైసెన్ ఆఫీసర్, దాసరి సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్, దామెర ప్రవీణ్ డివై జనరల్ సెక్రెటరీ సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, టీ తారా చంద్ ప్రెసిడెంట్ సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏ రవి సెక్రెటరీ సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి జొన్నల కొనుగోలు ప్రారంభం

నేరడిగొండ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :

బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతుల జొన్నల కొనుగోలు కేంద్రం బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బోథ్ లో ప్రారంభించడం జరుగుతుందని, జొన్నల కొనుగోలు సెంటర్ ఇన్చార్జ్ గోలి స్వామి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు, రైతులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



నేరడిగొండ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన ఫోటో కి పూల మాల వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ పేర్కొన్నారు, దేశం కోసం చేసిన సేవలను ఆయన కొనియాడుతూ బిజెపి మూల సిద్ధాంతం కూడా అంబేద్కర్ గారి ఆశయాల మేరకే ఉన్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గట్టు నారాయణ, పరుశురాం, లక్ష్మణ్ ,భీంరావ్,రాఘవులు,శంకర్, శ్రీను,కృష్ణ,మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,గంగాధర్, రంజిత్, సతీష్,వసంత్,ఉదయ్ పాల్గొన్నారు..

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



మందమర్రి , ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మందమర్రి మార్కెట్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికి స్ఫూర్తి, దారి చూపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. దేశంలో కుల వివక్ష ఉండేదని దీన్ని రూపుమాపి అంబేద్కర్ దళితులను, పేదలను ఆదుకున్నారని అన్నారు. ప్రపంచంలో అన్నింటికంటే ఎక్కువ విగ్రహాలు అంబేద్కర్ వే ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాకా వెంకటస్వామి అనేక అంబేద్కర్ కాంస్య విగ్రహాలు ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు తాను 110 అంబేద్కర్



విగ్రహాలు ఇచ్చారన్నారు. దళితులకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత అంబేద్కర్ దేనన్నారు. మందమర్రిలో మంచి కాంస్య విగ్రహం పెట్టించి అంబెద్కర్ భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ వెంకటరావు, దళిత సంఘాలు, కార్మిక రాజకీయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




మందమర్రి , ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి హై స్కూల్ వద్ద, అంబేద్కర్ కాలనీ 3వ వార్డులో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పలువురు నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం ప్రజాప్రతినిధులు, కమిటీ ప్రతినిధులు, మొయ్య రాంబాబు, ఆడబత్తుల అశోక్, రామ్ శీను, దాసరి రాజనర్స్, దాసరి ఎల్లారం, కాపు రాజు, వేల్పుల కిరణ్, దుర్గం క్రాంతి, దాసరి రాజశేఖర్, రామ్ వెను, షేక్ హాజీముద్దీన్ బండ రాకేష్, వేల్పుల సాయికిరణ్, దాసరి శ్రావణ్ కుమార్, ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ ,పట్టణ అధ్యక్షులు నదిపట రాజు, ఎండి. జావిద్ పాషా, చింటూ, నేర్వట్ల సుజీత్, అన్వేష్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ రక్షణ మనందరి భాధ్యత

### బోడెంకి చందు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు



ప్రజాజ్యోతి ఏప్రిల్ 14(చెన్నూరు)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకై కృషి చేస్తూ ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పట్టణంలోని రాజన్న కాలనీలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అన్నారు. నేడు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులే రాజ్యాంగం పైన విల్లు ఎక్కు పెట్టారని, పాలకులు మాటల్లో అంబేద్కర్ ను పొగుడుతూనే ఆయన ఆశయాలను నిలవున పాతేస్తున్న పాలకుల దుష్ట పన్నగాలను పసిగట్టకపోతే రేపు పబ్లిక్ గానే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటాం అనేది జగమెరిగిన సత్యం అని, అనగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేసినప్పటికీ, ముఖ్యంగా కుల నిర్మూలన, అస్పృశ్యత నివారణ, ఆర్థిక సమానత్వం, మానవ హక్కులు, బలహీన వర్గాల సాధికారతపై ప్రత్యేక కృషి చేసారని అన్నారు. మరో వైపు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేసి సామాజిక న్యాయాన్ని రిజర్వేషన్లు లేకుండా చేసేస్తున్నారని, ప్రజాస్వామ్యం పైన దాడి ప్రారంభించారని, అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక విలువలను ఆర్ఎస్ఎస్, బీజేపీ పార్టీల నుండి రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని దానికి గానూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ను ఓడించడమే ప్రథమ కర్తవ్యం అని చందు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సిడం సమ్మక్క, బోండ్ల సరిత, రామగాని సమ్మక్క, రమాదేవి, కుమార్, బుధక్క, ఎల్లక్క, శ్యామల,పద్మ,శంకరక్క, మదనక్క, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మిగులు భోజనాలు పంపిణీ



మందమర్రి , ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :

మందమర్రి పట్టణంలో హనుమాన్ స్వాములకు ఆదివారం నిర్వహించిన బిక్షలో భోజనం మిగిలిపోయింది. కాగా నిర్వాహకులు మధుకర్ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం అందించారు. దీంతో సొసైటీ సభ్యులు స్పందించి మిగిలిన ఆహారాన్ని పట్టణంలో నివసిస్తున్న పేదవారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జై చందర్, చిలుముల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చింది..... కరువు తెచ్చింది.

## బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి..

## బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు...ఎమ్మెల్యేలు..



దేవరకద్ర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కరువును వెంట తీసుకొచ్చిందని మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డిలు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని కెఎమ్మార్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూత్పురు మున్సిపల్, మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండోసారి కెసిఆర్ నాకు అవకాశం ఇచ్చారు, పార్టీ కష్ట కాలంలో నేను మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేస్తున్నానని, బిఆర్ఎస్ హాయాంలో విద్యుత్, సాగు, తాగు నీరు, మౌళిక వంతుల కల్పన జరిగిందని, కెసిఆర్ పాలనలో దేశానికే అన్నం పెట్టె స్థాయికి తెలంగాణ వెళ్ళిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో ఒక్కటి కూడా సరిగ్గా అమలు చేయలేదని, రైతు రుణమాఫీ, రైతు బంధు జాడ లేదని, తెలంగాణ హక్కుల కోసమే పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించానని, కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్కనాడు కూడా మాట్లాడలేదని, దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ఇతర పార్టీలకు చెందిన నాయకులను వేధిస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులలో మన్నే శ్రీనివాస్ రెడ్డి మాత్రమే స్థానిక నాయకుడని, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు స్థానికేతరులని గుర్తు చేశారు. బీజేపీ మతం పేరుతో అధికారం లోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పాలన అర్థం అయిందని, గ్రామాలలో పరిస్థితులు దయనీయంగా మారాయని, కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామా... అని ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. బోనస్ ఇస్తామని ప్రకటించి మద్దతు ధర కూడా రైతులకు ఇవ్వట్లేదని, విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయని, ఎక్కడ చూసినా ఎండిన పంటలు, ఎండిన బోర్లు, చెరువులు గ్రామాల్లో కనిపిస్తున్నాయని రైతులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ,15 వేలు రైతు బంధు, ఐదు వందల బోనస్, నాలుగు వేలు పెన్షన్ వస్తాయనీ ఓటు వేసిన ప్రజలు మోస పోయారని, రైతు బంధు లేదు, రుణమాఫీ లేదని, కాంగ్రెస్ చెప్పేదొకటి, చేసేదొకటని విమర్శించారు. మే నెల 13వ తేదీన పోలింగ్ ఉంటుందని, ప్రతి కార్యకర్త అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన దాని కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



దేవరకద్ర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)

భారత రాజ్యంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, కందూర్ దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ రమేష్ గౌడ్, నాయకులు కిన్నెర దానియేలు, చంద్రకాంత్, జహంగీర్ గోరి, మనోహర్, హుస్సేన్, శ్యామ్, ఎలుసరి శ్రీనివాసులు, టి. కృష్ణయ్య యాదవ్, టంకరి వెంకటేష్, షహబాజ్ గోరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం పార్లమెంట్ అబ్జర్వర్‌గా షఫీ అహ్మద్ నియామకం



దేవరకద్ర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం పార్లమెంట్ అబ్జర్వర్ గా అడ్డా కుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు షఫీ అహ్మద్ ను నియమించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ విభాగం నుండి షఫీ అహ్మద్ ను నియమించినందుకు దేవరకద్ర నియోజకవర్గం లోని వివిధ మండలాల మైనార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం షఫీ అహ్మద్ "ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి దేవరకద్ర నియోజకవర్గం పార్లమెం టరీ అబ్జర్వర్ గా నియమించినందుకు ఏఐసిసి మైనార్టీ సెల్ నాయకు లు, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి, దేవర కద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయ కులు జహీర్ అక్తర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి గెలుపుకు తనుమంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వికసిత భారత నిర్మాణమే లక్ష్యంగా బీజేపీ సంకల్ప పత్రం

– బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి బ్యూరో )



ప్రజలలో అనేక వర్గాల నుండి అనేక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు తీసుకొని.. వాటి ఆర్థిక, ప్రపంచ రాజకీయ, ప్రస్తుత పరిస్థితులలో అమలు చేసేవీలు.. ఇలా అనేక విషయాలను పరిగణలోకి తీసుకొని బిజెపి మేనిఫెస్టోని జాగ్రత్తగా తయారు చేయడం జరిగిందని బీజేపీ సంకల్ప్ పత్రం ఎన్డీయే ప్రభుత్వ విజయాల యొక్క సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది మరియు 2047 నాటికి విక్షిత్ భారత్‌ను నిర్మించాలనే విజన్‌ను మన ముందు ఉంచుతుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా సంకల్ప పత్రంలో కొన్ని ముఖ్యమైన అంశాలు ప్రస్తావిస్తు పేదలకు 3 కోట్ల ఇండ్ల నిర్మాణం, పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి గ్యాస్, వచ్చే అయిదు ఏళ్ల పాటు ఉచిత రేషన్ కొనసాగింపు కార్యక్రమాలన్నీ మోడీ ఆత్మనిర్భర భారత్ కి పునాదులన్నారు. ఒక్క దేశం ఒకే ఎన్నిక ఉమ్మడి పౌరసత్వం చట్టం సుపరిపాలన కు నిలువుటద్దాలవంటివని పేర్కొన్నారు. అతిమొత్తంగా చూస్తే మహిళలకు, పేదలకు, రైతులకు, యువకులకు అంద రికి భవిష్యత్తుకు ధీటైన బాటలు వేసే ఈ సంకల్ప పత్రం మోడీ పెట్టిన 400 లక్ష్యాన్ని చేరడం సులభ సాధ్యమేనని అన్నారు. కాబట్టి తెలంగాణ ప్రజలందరూ మళ్ళీ మోదీని ప్రధాని చేయడానికి బీజేపీ గుర్తు కమలానికి ఓటు వేసి మోదీ తలపెట్టిన వికసిత భారత్ నిర్మాణంలో భాగ్యస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి బ్యూరో )



సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం అని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు రక్షణ కవచంగా ఇచ్చిన ఆర్టికల్ 14, 19 21 ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, గత పది సంవత్సరాలుగా సామాన్యుడి స్వేచ్ఛ ను హరించే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత ధోరణి అవలం భించిదని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గాని కో, ఒక ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన విశాల భారతావనికి సంబందించిన ఆని ముత్యం అని, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమోఘం అని, ఆయన జాతి నిర్మాణానికి చేసిన కృషి ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, సాయిబాబా, ఫయాజ్, ఐఎన్టియుసి రాములు, లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగ రా జు, శ్రీనివాస్ గౌడ్, జేసిఆర్, జగదీష్, నవనీత , వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

మహబూబ్ నగర్ ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి బ్యూరో )



భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్133వ జయంతిని పురస్కరించుకొని బస్ స్టాండ్ సమీపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ నిరంతరం పోరాడి అందరికీ ఆదర్శంగా నిలిచారని, ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేం ద్ర ప్రతాప్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి.డి.పాండు,తదితరులు పాల్గొన్నారు. లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో డా.బి.అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

గద్వాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:



జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాలలో ఘనంగా డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలుదళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్.భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక,రాజకీయ,ఆర్థిక విధానాల నిర్ణేత,ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా గద్వాలలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జాన్ మాట్లాడు తూ.. అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేత గా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంద రికీ ఆదర్శం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపం చానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందు గానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత దేశానికి దిక్సూచి అని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి అని గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటన్న, సీనియర్ జర్నలిస్టులు ముకుందరావు,రామన్ గౌడు, జర్నలిస్టులు తాటికుంట తిరుమల్, సికిందర్ వర్మ, రాఘవ గౌడ్,అరగిద్ద చారి, శాంతన్న,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి




అలంపూర్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఆదివారం నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు .రమేష్ మాట్లాడు తూ... సమ సమాజ నిర్మాణం కోసం, అణగారిన వర్గాల కోసం, మరియు వారి సమానత కోసం, విద్య కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సి.రాముడు, సీనియర్ నాయకులు వి నాగరాజు,జి నాగరాజు,చిన్న మద్దిలేటి,పి వెంకటేశ్వర్లు, త్యాగరాజు,డి వెంకట్రాముడు, కే రాజ్ కుమార్,మునిస్వామి, ముస్తాక్ అహ్మద్, పి బాబు, కంప్యూటర్ బాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## బీజేపీకే జైకొడుతున్న ఓబీసీలు

- బీజేపీలోకి జోరందుకున్న వలసలు
- అన్ని వర్గాల నుంచి అరుణమ్మకు పెరుగుతన్నమద్దతు
- బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భారీగా చేరికలు
- పార్టీలోకి సాదరంగా స్వాగతించిన అభ్యర్థి అరుణమ్మ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి బ్యూరో )



పాలమూరు పార్లమెంట్‌లో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. మాజీ మంత్రి బీజేపీ అభ్యర్థి అరుణకు జనం జై కొడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వందల మంది కార్యకర్తలు, కులసంఘాలు, ఇతర యూనియన్లుసైతం స్వచ్ఛంధంగా సంఘీభావం తెలుపుతున్నారు. ఆదివారం మేము సైతం అంటూ అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు కొత్తగంజి పరిసర ప్రాంతాలకు చెందిన ఓబీసీ వర్గాలకు చెందిన 100 మంది బీజేపీ అభ్యర్థి అరుణ సమక్షంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరందరికీ కాషాయ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. అనంతరం ఓబీసీ వర్గాలంతా బీజేపీకి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు.

## అందరి కోసమే అంబేద్కర్ రాజ్యాంగ రచన




### ఘనంగా 134 వ జయంతి వేడుకలు

అలంపూర్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:

దేశంలోని వర్గాల ప్రజల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని వక్తలు కొనియాడారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజన్న అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో అల్లంపూర్ మొదటి ఎమ్మెల్యే డాక్టర్ నాగన్న కూతురు సత్యవతి, సెన్సార్ బోర్డు సభ్యురాలు రేవతి గౌడ్, కౌన్సిలర్ ఇంతియాజ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి రాజు, విజయభాస్కర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకట్రామయ్య శెట్టి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజ్యాంగంలో కల్పిం చిన రిజర్వేషన్లు భవిష్యత్ తరా నికి గొప్ప వరం అన్నారు. దేశంలో రాజ్యాంగంపై దాడి జరుగుతుందని కాపాడుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అన్నారు. అన్ని వర్గాల హక్కుల కోసం రాజకీయ సామాజిక ఆర్థిక ఫలాలు అందాలని రాజ్యాంగంలో పొందు పరిచారని తెలిపారు. మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును అమలు చేయకపోవడంతో అందుకు వ్యతిరేకంగా ఆనాడు అంబేద్కర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఇప్పటి తరం వారికి అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకునేందుకు ప్రాథమిక పాఠశాల నుండి పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని నవీన, సౌమ్య రాజ్యాంగంలోని అంశాలపై చక్కగా ఉపన్యసించి అభినందనలు పొందారు. ఆయా రంగాల్లో ఉద్యోగాలు సాధించిన వారికి పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షులు హిమకుమార్, నాయకులు ప్రవీణ్, మునిస్వామి, అక్షయ్, రజిని బాబు, బుచ్చన్న, ఉపాధ్యాయ బృందం వి నాగరాజు, వెంకటేశ్వర్లు, స్వరాజ్ బాబు, వి మద్దిలేటి, నాగరాజు, రమేష్ ,రంగముని బలగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు కెసిఆర్ తోనే సాధ్యం



మానవపాడు, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన మానవపాడులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు సురేష్ మహారాజు మాట్లాడుతూ..అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు , ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి ):** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మంగలపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను ఆమె కొనియాడారు ఆనాడు భారత దేశంలో ఉన్నటువంటి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని కుల వ్యవస్థను నిర్మూలించడానికి అసమానతలు లేని సమాజం కోసం మనుషుల మధ్య అంతరాలను అసమానతలను రూపుమాపడానికి దానికి చదువు ఒకటే మార్గం అని చెప్పు అందరూ చదువుకోవాలని చెప్పి అణగారిన వర్గాల ప్రజల కోసం నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పోరాటం చేశాడు ఓటు హక్కు ద్వారానే అందరికీ సమన్యాయం జరుగుతుందని చెప్పి ఓటు హక్కును కల్పించాడు అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం వల్లనే ఇవాళ స్త్రీలకు అనేక రంగాల్లో సమానమైన వాటా దక్కుతుందన్నారు అంతేకాకుండా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎవరి జనాభా ఎంత ఉంటే దాని నిష్పత్తి ప్రకారం వాటా ఇవ్వాలని అన్నాడు ఈ దేశానికే భారత రాజ్యాంగాన్ని అందించి దేశానికే దిశా నిర్దేశం చేసిన మహనీయుడు అని అన్నారు అలాంటి మహనీయుని జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తానని అణగారిన వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశాడు ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని మహనీయుని యొక్క అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,దళితరత్న గుండాల నరసయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాన్ల తిరుపతిరెడ్డి సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాసరావు,కౌన్సిలర్ రాము,కో-ఆప్షన్ సభ్యులు జలకం శ్రీను, జలీల్,దొంగరి శంకర్,తునం శ్రవణ్,తూర్పాటి రవి,అప్రముఖులు,ఉపాధ్యాయ సంఘాలు, వివిద కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**తొర్రూరు , ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి )** భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్క ర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి చిత్ర పటానికి బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపళ్ళి యాకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, ఆర్.రాజకుమార్,గట్ల భరత్,సిహెచ్.విజయ్ కుమార్,కాగు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**మండలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిన్న బస్టాండ్ సెంటర్లో సంఘం ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్టా చలివేద్రం ప్రారంభించారు.అనంతరం పట్టణంలోని ప్రతి కాలనిలో మహిళలు,విద్యార్థులు ఆట పాటలతో నృత్యం చేసుకుంటూ వేడుకలు నిర్వహించారు.అనంతరం గాయత్రి గ్రానైట్ అధినేత వద్దిరాజు కిషన్ తో వివిధ రాజకీయ పార్టీల నా యకులు, సంఘం నాయకులు, మండలంలోని పూర ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. మండలం లోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమ తులను అందజేశారు.అనంతరం పెద్ద బస్టాండ్ సెంటర్లో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు,విద్యార్థులు పాల్గొన్నారు.

**బయ్యారం,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు గంట శ్రీనువాస్ మాదిగ సోమవరపు రవి మాదిగ, తుడుం రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ హాజరై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు కుల నిర్మూలన కోసం, అంటరానితనంపై పోరాడిన దీరోధారుడని, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన నిరంతర శ్రమికుడని వారన్నారు. వారు రాసిన ప్రతి అక్షరం దేశ శాంతి భద్రతలు సరైన మార్గంలో నడవడానికి రహదారుల ఉపయోగపడుతున్నయని, వారి ఆశయ సాధనకై భారత పౌరలందరు పాటుపడాలని కోరారు.



ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసి నాయకులు రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, నాయకులు జర్పుల శ్రీని నాయక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమలి బిక్షపతి మాదిగ, బాల్యం రవి మాదిగ, ఉమ్మడి నాగయ్యా మాదిగ, మందుల గణేష్ మాదిగ, ఎచ్చు రమేష్ మాదిగ, ఇమ్మడి వెంకన్న మాదిగ, కేదాసు గిరి మాదిగ, నందిపాటి సురేష్ మాదిగ,టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగన్న, మండల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, అధ్యక్షుడు బి బావ సింగ్, జి రామారావు, బి రామారావు, చిరంజీవి, పూర్ణచందర్, రూప్లా, టి ఎస్ టి డి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, రామారావు, రాంబాబు, బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్ బాబు, బీసీ జనసభ జిల్లా అధ్యక్షులు చల్లా గోవర్ధన్,లైవ్ ఐక్య వేదిక మండల నాయకులు బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

**గార్ల,ఏప్రిల్14(ప్రజా జ్యోతి)** గార్ల మండల కేంద్రం లో స్థానిక బస్టాండ్ మరియు పోలీస్ స్టేషన్ దగ్గర లో ఉన్న విగ్రహం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అంబేడ్కర్ విగ్రహా వ్యవస్థాపకులు నేతగాని నాగేశ్వర్రావు ,గుళ్లగట్టు బాబు గార్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు ముఖ్యఅతిథిగా గార్ల సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్ హాజరై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్గమం లో అన్ని పార్టీ లో ఉన్న ప్రముఖులంతా కలిసి డా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు .ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ భూక్యా నాగేశ్వర రావు, పానుగంటి రాధాకృష్ణ,గులగట్టు లెనిన్ ఏసు మల్ల రాజశేఖర్,బాసిపంగు మధు, హరి,చింత ఎల్లయ్య, బొడ్డు నరసింహ,ఎల్లంకి సాయికుమార్,మీగడ శ్రీను, ఎల్లయ్య, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ నేతల దాడులు సిగ్గుచేటు

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి )** అధికార అహంతో కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షాల కార్యకర్తలపై దాడులకు తెగబడటం సిగ్గు చేటు అని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన రైతు,బిఆర్ఎస్ కార్యకర్త ఎండి అక్బర్ పై మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డి తో పాటు కొంతమంది కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులు చేయడం వలన తీవ్రంగా గాయపడటంతో విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు గారు హుటాహుటిన తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అక్బర్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మడిపల్లి గ్రామానికి చెందిన రైతు టిఆర్ఎస్ కార్యకర్త అక్బర్ ప్రభుత్వ చెరువు కుంట నుండి మొరం మట్టిని తన వ్యవసాయ భూమిలో పోసుకుంటే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు లు ప్రభుత్వ కుంటలో మొహరంను తీసుకుపోవాలంటే కాంగ్రెస్ పార్టీ లో చేరాలని భౌతిక దాడులు చేసి గాయపరచడం బాధాకరమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎక్కడ ఎలాంటి దాడులు, దౌర్జన్యాలకు పాల్పడలేదని వాపోయారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోజురోజు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీలు స్పందించి విచారణ చేపట్టి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు.

## బాల్యమిత్రుని తల్లి మృతి

### పరామర్శించిన స్నేహితులు

### రూ.8 వేల ఆర్థిక సహాయం అందజేత



**కేసముద్రం,ఏప్రిల్ 14,(ప్రజా జ్యోతి):** కేసముద్రం మండల కేంద్రం లోని చాణక్య హైస్కూల్ కు చెందిన 2012-13 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ మిత్రునికి ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.మండలం లోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన తమ క్లాస్ మేట్ లకావత్ సురేష్ తల్లి లకావత్ మంగి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం తమ స్నేహితుడు సురేష్ ను పరామర్శించి, ప్రగాఢసంతాపా న్ని,సానుభూతిని వ్యక్తం చేయడంతో పాటు రూ.8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మహేందర్, బానోతు రాజు,షేక్ ఫిరోజ్, నానబాల నవీన్, మహమ్మద్ మౌలానా, వాంకుడోత్ బాలు, బానోత్ సుమన్, ఇస్లావత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సంజీవరెడ్డి



**కేసముద్రం, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** మండలంలోని గాంధీ నగర్ లోభూక్య రాంచంద్రు నాయక్ ఆధ్వర్యంలో వారి నాన్న భూక్య జామ నాయక్ జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కలవల గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం నాయకుడు చంద గోపి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య మల్సూర్ నాయక్, గాంధీ నగర్ గ్రామ అధ్యక్షులు బోడకుంట్ల వేణు గారు, కాంగ్రెస్ పార్టీ కల్వల అధ్యక్షులు గండి శ్రీనివాస్ ,అనుమాండ్ల రాంరెడ్డి ,కల్వల మాజీ ఉపసర్పంచ్ పెద్దగాని రవి, బానోతు బాలు నాయక్,భూక్య జగన్ నాయక్, భూక్య వెంకన్న ,భూక్య లక్ పతి,బోడకుంట్ల శ్రీనివాస్, ఎర్రంశెట్టి రాజయ్య,భైరబోయిన మల్లయ్య, భూక్య లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు నరికి వేత

### వేసవిలో విద్యుత్ అధికారుల తీరుపై విమర్శలు

**మరిపెడ, ఏప్రిల్14 (ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామ శివారులో హరితహారంలో భాగంగ మొక్కలు నాటడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి వాహనదారులకు, గ్రామ ప్రజలకు, పక్కన ఉన్న రైతులకు ఆహ్లాద భరిత వాతావరణం పంచుతున్నాయి. అయితే విద్యుత్ అధికారుల అవగాహన రాహిత్యం వల్ల పర్యవరణ సమతుల్యత ప్రమాదంలో పడుతోంది. విద్యుత్ తీగలు పైన ఉన్నాయన్న నెపంతో కొమ్మలు కొట్టకుండా ఏకంగా చెట్లనే నరికేశారు. విద్యుత్ అధికారుల తీరుపై అటు గ్రామస్తులు, ఇటు పర్యావరణ ప్రేమికులు మండి పడుతున్నారు. విద్యుత్ తీగలకు అంటుకునే ప్రమాదం ఉంటే కొమ్మలు తొలగించాలి కాని ఏపుగా పెరిగి నీడనిస్తున్న చెట్లను వేసవిలో నరికి వేయడం సరైన పని కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదుల సంఖ్యలో చెట్లను నరికివేయటంపై ఆ గ్రామ మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రథమ చికిత్సాలయాలపై దాడులు మానుకోవాలి



**తొర్రూరు, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి ):** గ్రామాలు పట్టణాలలోని గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్సలయాలపై ఇటీవల పలుమార్లు దాడులు నిర్వహిస్తూ గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని గ్రామీణ వైద్యులు లేనిదే గ్రామాలు లేవు గ్రామాల లోని ప్రజలకు వైద్యము లేదని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించేది గ్రామీణ వైద్యులేనని, అలాంటి గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తింపు అందించాలని ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండలం గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతులు కోరారు. ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ వైద్యులను వైద్యులే కాదంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు నిర్వహించడం కాదని సిగ్గుచేటు అన్నారు. గ్రామీణ వైద్యులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కుల కై ఉద్యమించాలని అన్నారు. ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న ల ఆదేశాల మేరకు మీ మొదటి వారంలో లేదా రెండవ వారంలో తొర్రూరు డివిజన్ ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఈ సమావేశానికి తొర్రూరు డివిజన్ పరిధిలోని మండలాలలో ఆర్ఎంపి పిఎంపి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని డివిజన్ కమిటీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, గద్దల వెంకటేష్, కొమ్మనబోయిన యాకయ్య, ఎండి నజీర్, పెద్ది అనిల్, బందు శ్రీధర్, శ్రీనివాస్, యాకమల్లు, కొత్తపల్లి కిషోర్ కుమార్, పి శ్రీనివాస్, సందీప్, సలీమ్, రాము, రషీద్ తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మర్రిగూడెం శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి, శ్రీ బాలాజీ, దర్గా షరీఫ్

- అన్ని మతాల వారి పుణ్యక్షేత్రం మర్రిగూడెం లోని దర్గా షరీఫ్
- భూక్య కాంతారావు ఆలయ పూజారి,దేవస్థాన వ్యవస్థాపకుడు

**గార్ల,ఏప్రిల్14(ప్రజా జ్యోతి)** మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం మర్రిగూడెం పరిధి లో గల దర్గా షరీఫ్ మరియు శ్రీ బాలాజీ శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఈనెల 18వ తారీకు 18వ తారీకు గురువారం శ్రీ బాలాజీ మరియు భావు సింగ్ బాబా, రామ్ సింగ్ బాబా పూజలు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తారు.అలాగే 19వ తారీఖు శుక్రవారం నాడు హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి మల్సూర్ షావలీల జాతర ప్రారంభమవుతాయని దేవస్థాన వ్యవస్థాపకుడు మరియు పూజారి భూక్య కాంతారావు తెలిపారు. ప్రతి సంవత్సరం విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని పక్కనే ఉన్న శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దేవి నవరాత్రులను ఎంతో భక్తి శ్రద్ధలతో భవాని మాలాధారణ చేసిన వందలాది మంది స్వాములు అమ్మవారిని ఎంత భక్తి శ్రద్ధలతో కొలుస్తారు, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని యొక్క ఆశీస్సులు పొందాలని అలాగే అలాగే ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## భారత రాజ్యాంగ నిర్మాత 133 వ జయంతి వేడుకలు



**వెంకటాపురం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత,సమసమాజ స్వాప్నికుడు,దళిత,బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన మార్గంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత,ఆదివాసి నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అంటరానితనం,అసమానతలను ఎదుర్కొని గొప్ప చదువులు చదివి ప్రపంచ దేశాలు కీర్తించే స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి పీడిత ప్రజల విముక్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బలుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొరియాడారు.రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనీకుడని తెలియజేశారు.ఈ దేశంలో 85% ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలు కుల సంఘాలుగా విడిపోయి చెడిపోయే కన్నా కలిస్తే గెలుస్తాం విడిపోతే చెడిపోతాం అనే అంబేద్కర్ నినాదంతో బహుజనలంతా ఏకతాటిపై నిలబడి రాజ్యాధికారం సాధించే దిశగా ఆలోచన చేయాలని అన్నారు. అణగారిన వర్గాలకు హక్కులు సాధించడం కోసం అంబేద్కర్ ఆయన కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా జీవితాంతం బహుజనల కోసం పోరాటం చేశారని,నా ప్రజలకు ఆర్థిక స్తోమత లేదు గనుక ఆయుధం లాంటి ఓటు హక్కును కల్పించాను ఆ హక్కును ఉపయోగించుకొని ఏనాటికైనా రాజ్యాధికారాన్ని సాధించి భారతదేశంలో బహుజనులు పాలితులుగా కాకుండా దేశాన్ని పరిపాలించే పాలకులుగా మారతారని ఆయన కలలు కన్నారని,ఆయన కన్న కలలు సాకారం చేయడానికి ఆయన సాధించి పెట్టిన ఓటు హక్కును ఉపయోగించుకొని బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు.ఆ మహనీయుడు కల్పించిన హక్కులను ఉపయోగించుకొని రాజులవుతారో లేక పది,పదిహేను శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఓట్లను అమ్ముకొని వాళ్ల పార్టీల జెండాలు మోస్తూ బానిసలుగా మిగిలి పోతారో కొద్దో,గొప్పో అక్షర జ్ఞానం ఉన్న దళిత నాయకులు తెలుసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,దళిత సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు కాల్వ. సుందర్రావు,చల్లూరి.ఎల్లయ్య,కొడారి.వినాయకరావు,చిప్పనపల్లి.రాంబాబు,వంకాయల. వెంకటేశ్వర్లు,యాసం.సిద్ధార్థ పూలే,చిట్టిబాబు,గాంధర్ల.నాగేశ్వరరావు,వేల్పుల.మల్లేష్,గుండమల్ల.కిరణ్,వేల్పుల.రామ్ కుమార్, జాడి. ఈశ్వర్, మంచాల. భూషణం, ఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసి, నాయకులు ఆదివాసీ నాయకులు ఉయిక.శంకర్, పూణెం.రామ్ చందర్,పర్శిక.సతీష్,తదితరలు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టా

**మరిపెడ,ఏప్రిల్14(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలోని సీతారాముల ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. శనివారం రాత్రి అర్చకుల శ్రీరంగం లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో గణపతి పూజ, ధాన్యాదివాసం, పుష్పాదివాసం, ధనాధివాసం, చేయాదివాసం, కార్యక్రమాలు చేపట్టగా, ఆదివారం హోమం, పుణ్యాహవచనం, పూర్ణహుతి కార్యక్రమాలు అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన క్రతువును అర్చకులు, పండితులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ చిర్రబోయిన చిర్రబోయిన ప్రభాకర్ సునీత దంపతులు హోమం క్రతువు నిర్వహించగా, తవిసి వీరభద్రం సుజాత దంపుతులు ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, చుట్టు పక్కల తండాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తజన సందోహంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అదే విధంగా గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయానికి కూడా వార్షికోత్సవం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కుకున్న భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో చలమల శ్రీనివాస్ రెడ్డి, మద్దోజు వెంకన్న, మోర వెంకన్న, సోమ లక్ష్మినారయణ, భద్రయ్య, చిర్రబోయిన సత్యనారయణ, పెద్దబోయిన శ్రీను, వంకాయలపాటి తిరుమలరావు, పెద్దబోయిన రంగన్న, రాచమల్ల వెంకన్న, పెద్ద వెంకన్న, చిర్రబోయిన విజయ్, గ్రామస్తులు, భక్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో విష్ణు పూజ



**కేసముద్రం ,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** కేసముద్రం మండల కేంద్రంలోని ఏకశిలా పదునెట్టాంబడి కలిగి ఉన్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆదివారం నాడు కేరళ నూతన సంవత్సరం విషు పండుగ సందర్భంగా శబరిమలలో జరిగే మాదిరి గా దేవాలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ్ పొట్టి ఆధ్వర్యంలో విషు ఉత్సవ పూజ నిర్వహించారు. ఈ మేరకు దేవాలయంలో స్వామివారి మండపంలో కృష్ణుడి ప్రతిమ ఎదు ట వివిధ రకాల కూరగాయలు అలంకరించి అభిషేకం చేసి స్వామివారికి ప్రత్యేక అలంకరణచేసి గణపతి హోమం, కృష్ణ పూజ ,ఉష పూజ ,దేవాలయ ద్వార బంధనం చేశారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదం తో పాటు అభిషేకం చేసిన ఒక నాణాన్ని భక్తులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవ సొసైటీ అధ్యక్షులు ఓలం చంద్రశేఖర్, కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి: ఉగాది మరియు రంజాన్ పండుగ సందర్భంగా కొండ మల్లేపల్లి పట్టణంలోని క్రీడా ప్రాంగణం అందు మైనార్టీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు బహుమతులను దాతలతో కలిసి అందజేసిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కనబర్చాలన్నారు, యువకులు చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, శ్రద్ధతో చదువుకోవడంతో పాటు క్రిడలకు సమయం కేటాయించాలని కోరారు. అదే విధంగా మొదటి బహుమతి గెలుచుకున్న హైదరాబాద్ జట్టుకు 30,000/- రూపాయలను ప్రథమ బహుమతి దాత యుగేందర్ రెడ్డి, రెండవ బహుమతి గెలుచుకున్న మిర్యాలగూడ



జట్టుకు 20,000/- రూపాయలను ద్వితీయ బహుమతి దాత శేఖర్, మూడవ బహుమతి గెలుచుకున్న హైదరాబాద్ జట్టుకు 15,000/- రూపాయలను తృతీయ బహుమతి దాత నవీన్, నాలుగో బహుమతి గెలుచుకున్న కోదాడ జట్టుకు 8,000/- రూపాయలను నాల్గోవ బహుమతి దాత కోట్ల జగదీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కోల్ముంతల్ పహాడ్ ఎంపీటీసీ రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, బూడిద మల్లేష్, అందుగుల వెంకటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్య నాయక్, మాజీ సర్పంచ్ భీమ్ సింగ్, టోర్నీ మెంట్ నిర్వాహకులు సయ్యద్ హబీబ్, సయ్యద్ నదీమ్, ఎస్ డి సయ్యద్, షేక్ ఇలియాస్, మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం(అస్క్) ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

కోదాడ టౌన్ ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి) కోదాడ,ఏప్రిల్ 14:స్థానిక ఎమ్మెస్ కాలేజ్ వేదికగా నడుస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (అస్క్,ఉచిత కోచింగ్ సెంటర్) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఆస్క్ సభ్యులు విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పోలేపాక పెంటయ్య పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కి నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశించిన సమసమాజ స్థాపన జరగాలని అది జరగాలంటే పేదలు అణగారిన వర్గాలు విద్యను ఆయుధంగా చేసుకొని,అన్ని సవాళ్లను ఎదిరించి అన్ని రంగాలలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అంబేద్కర్ ఆశయాన్ని సాధించడానికి ఆస్క్ చేయూతనిస్తుందని కొనియాడారు.అనంతరం



ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగానే నిరుపేదలకు ఉచితంగా కోచింగ్ ని అందించడానికి ఆర్థికంగా భారమైన ఆస్క్ ను కొనసాగిస్తున్నామని దీనిని ప్రతి పేద విద్యార్థి ఉపయోగించుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాగి గురవయ్య ఆస్క్ కి 5000 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,కోర్స్ డైరెక్టర్ ఎలమర్తి శౌరి,బొడ్డు హుస్సేన్,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కుడుముల స్వామి దాసు,ప్రధానోపాధ్యాయులు మాగి గురవయ్య,రమేష్,సర్వేయర్ నాగారపు నాగేశ్వర్ రావు,నందిపాటి సైదులు,ప్రధానోపాధ్యాయులు నందిగామ ఆనంద్,కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు,చెరుకుపల్లి కిరణ్,శ్రీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంభేద్కర్ జయంతి వేడుకలు

నడిగూడెం, ఏప్రిల్ 14 ,ప్రజా జ్యోతి: ప్రపంచ మేధావి భారత రాజ్యా%శీ%గ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డా "బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు తెల్లబల్లి ఎస్ సి కాలనిలోఆయన చిత్ర పటానికి పూల మాల వేసి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘన%శీ%గా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్మీలో



కొలువు చేసి పదవి విరమణ పొందిన నెమ్మాది రామారావు మాట్లాడుతు దేశంలో యువత అందరు అంబేద్కర్ ఆశయాలు అడుగు జాడలో నడవాలని ఆయన చేసిన ఉ ద్యమాలు,బలహీన వర్గాల గురించి చేసిన మేలులు గ్రామాలలో యువకులకు తెలియ చేయాలని అన్నారు.ఈరోజు మనం ఇంత స్వేచ్ఛ గా ఉన్న చదువు లు చదివి ఉద్యోగా లు చేయగలుగుతున్నా%శీ% ఉ ండగలుగుతున్నా%శీ% అంటే ఆయన వలనే నని తెలియ చేశారు.యూత్ అధ్యక్షులు నెమ్మాది దాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాది%శీ% ఛడానికి గ్రామం లో యువకులు అంత కృషి చేస్తామని అన్నారు.తదనంతరం మిఠాయి లు పళ్ళు అందరికి పంచినారు.ఈ కార్యక్రమం లో డీలర్ క్రిష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, యూత్ సభ్యులు సుదర్శన్,శ్రీకాంత్, శ్రీను, జాన్ లాజర్, ప్రసాద్ సందయ్య,అశోక్, వెంకటి, వంశీ, సంతోష్, సుధాకర్, తరుణ్,ఏ సురత్నం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

**భావితరాలకు అంబేద్కర్ జీవిత చరిత్రను పూర్తిస్థాయిలో అందించాలి.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈద్గా రోడ్ లోని రైతు బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన 133 వ జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తించబడటం గొప్ప విషయం అన్నారు.గత ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమైనదన్నార.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ ఆలోచనతో పాలను అందించాలని కోరారు.విద్యుత్ సౌకర్యం లేని రోజుల్లోనే బుడ్డి దీపాల కింద చదువుకున్న అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని కొనియాడారు.ఆయన రాసిన గొప్ప రాజ్యాంగము వల్లనే నేడు దేశంలో చట్టాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు.దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్ తరాలకు అంబేద్కర్ జీవిత చరిత్రను అందించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎకరం స్థలంలో స్మారక స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్,జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,రియల్ ఎస్టేట్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ జిల్లా కోశాధికారి పాల సైదులు,పట్టణ గౌరవ సలహాదారులు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు జానీ నాయక్,ఖమ్మంపాటి అంజయ్యగౌడ్,జిల్లా కార్యదర్శి పర్వతం వెంకటేశ్వర చారి,వాంకుడోత్ సక్రు నాయక్,ఐతగాని మల్లయ్య గౌడ్,ఆకుల మారయ్య గౌడ్,బొమ్మగాని వెంకన్న గౌడ్,పెగ్గె పురం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత శిఖరం ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్.

**జిల్లా కలెక్టర్ ఎస్వేంకట్రావు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ లో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత కీర్తిని పెంపొందింపజేసిన ఒక ఉన్నత శిఖరం భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని,వారి మహోన్నత సేవలు నాటికి,నేటికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు.నవ సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం రచించబడిందని,ప్రపంచం గర్వించే విదంగా 32 డిగ్రీలు పొంది దేశానికి మహోన్నతమైన సేవలందించి ప్రపంచ ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వివరించారు.వారి



మహోన్నతమైన సేవలకు గాను 1990 లో భారత రత్న బిరుదును కేంద్ర ప్రభుత్వం అందించిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.తదుపరి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తులైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రలపై పది వేల పుస్తకాలు ముద్రించి అన్ని వసతి గృహాలు,పాఠశాలలో అందచేస్తామని,అందుకు గాను ముగ్గురితో ఒక కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఆయన రాసిన పుస్తకాలతో సహా 50 వేల పుస్తకాలతో రాజ్ గృహ అనే అతి పెద్ద లైబ్రరీ ఏర్పాటు చేసి నవ సమాజనికి స్ఫూర్తిగా నిలిచారని,అంతరాల దొంతరలు లేని సమాంతర సమాజం కోసం ఆయన తన జీవితాంతం కృషి చేశారని,అలాగే ఆయన రాజ్యాంగ స్ఫూర్తిని భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ అప్పారావు,ఆర్.డి.ఓ వేణు మాధవ్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి లలిత,తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,జిల్లా అధికారులు,టి ఎన్ జి ఓ ఎస్ కార్యదర్శి దున్న శ్యామ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం స్థానిక దురాజ్ పల్లి నవరత్న రైస్ మిల్లు,రామకోటి తండా లో మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎక్కువగా వస్తుందని ఇప్పటికే ఆదిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులు అధైర్య పడవద్దని ప్రతి చివరి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.అన్ని కేంద్రాల్లో ఇప్పుయికే మండల స్థాయి అధికారులు అలాగే ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైతు వివరాలు టాబ్ ఎంట్రీ లో నమోదు చేసి తదుపరి ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు సత్వరమే పంపించాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 16133.840 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.నాలుగు రోజులు సెలవులు ఉన్నప్పటికీ కూడా జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నారని తెలిపారు.మిల్లరు ధాన్యం లోడ్ వెంటనే దిగుమతి చేసుకోవాలని ఇబ్బందులు కల్గించవద్దని అలాగే అన్ని కేంద్రాల్లో రైతులు తెచ్చే ధాన్యం తేమశాతం 17 కి మించకుండా ఉ ండేలా చూడాలని మెప్మా కేంద్రం లోని ధాన్యం తేమ శాతం పరిశీలించారు.అదేవిదంగా రైతులు నేరుగా మిల్లర్లకు ధాన్యం అమ్మిన మద్దతు ధర



వచ్చేలా కృషి చేస్తామని అలాగే దళారులనుండి రైతులకు ఇబ్బంది ఉంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అన్ని కేంద్రాల్లో తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఎక్కడ కూడా హమాలీలు, గన్ని సంచులు కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సి.ఎం.ఆర్. రైస్ సత్వమే అందించాలి

జిల్లాలో 2023-24 సంవత్సరం ఖరీఫ్ సి.ఎం.ఆర్. రైస్ మిల్లర్లు సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.ఆదివారం స్థానిక నవ రత్న రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 64 మిల్లల నుండి సి.ఎం.ఆర్. రైస్ ఎఫ్.సి.ఐ అందచేయలసి ఉ న్నదని వెంటనే అందించాలని మిల్లర్లను ఆదేశించారు.సి.ఎం.ఆర్.రైస్ స్టోరేజి కై మిర్యాలగూడెం అలాగే కోదాడ కు సంబంధించి ఖమ్మం లో సదుపాయం కల్పించడం జరిగిందని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ మోహన్ బాబు,డి.ఎం.ఓ నాగేశ్వర శర్మ,మెప్మా,ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మృతి..

నడిగూడెం ,ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బాణాల నర్సయ్య అనారోగ్య కారణాలతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. నర్సయ్య మరణవార్త తెలుసుకున్న ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎస్ కె జహీర్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతదేహం పై పార్టీ జెండాను కప్పి పూల మాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటని, ఆయన నిఖార్సైన కార్యకర్తగా పార్టీ ఉ న్నతికి ఎల్లప్పుడు కృషి చేశాడని, పార్టీకి అందించిన సేవలను వారు కొనియాడారు. కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కార నిమిత్తం తక్షణ సాయంగా 4వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చక్రాల పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, గుండ్లపల్లి వెంకన్న, చిక్కుళ్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

నిడమనూరు,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి నిడమనూరు ప్రధాన వీధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మాల మహానాడు ఆధ్వర్యంలో



నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు . అనంతరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ నా దేశ తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల ప్రజలఓటు అనే ఆయుధాన్ని ఇచ్చి సమాజంలో సామాన్యుని పాత్ర తారాస్థాయికి చేర్చి వారి జీవితాల్లో చైతన్యం వెలుగుని నింపి చదువు ఒక్కటే ప్రపంచాన్ని జయించగల ఆయుధమన్నారు .అది మాత్రమే వారి ఆర్థిక అసమానతలు తొలగిస్తుందని నిరూపించిన ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారి యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాలమహానాడు తరపున కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు చింతమల్ల పాండురంగయ్య , నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉ పాధ్యక్షులు కాశమాల నరేష్ , నిడమనూరు మండల అధ్యక్షులు చింతమల్ల వెంకన్న ,మండల ప్రధాన కార్యదర్శి మందారి రామాంజనేయులు ,మండల ఉపాధ్యక్షులు చింతమల్ల వెంకన్న , మండల కోశాధికారి నాగటి సృజన్ , మండల నాయకులు మద్దెల నాగయ్య , సామకోటయ్య , మల్లికంటి శ్రీనివాస్, నాగరాజు ,సల్వాది చిన్న కోటేష్, కురుమేటి కోటేష్ ,తదితరులు, పాల్గొన్నారు.

## పగిళ్ల సైదులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నిడమనూరు,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): మాడుగులపల్లి మండలం మంచనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పగిళ్ల సైదులు కుమార్తె పగిళ్ల యోగిత ఇటీవల అకాల మరణం చెందడం వల్లన వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని నాగార్జునసాగర్



మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, జాటావత్ రవి నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య,పొదిల్ల శ్రీనివాస్, నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షులుఏ. నరేష్, ఉ ద్యమకారులు కోడి శేఖర్, అన్నెబోయిన కొండల్, బషీపాక నాగయ్య, మల్లేష్, కొండేటి కృష్ణ, తదితరులు ,పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ కు ఘన నివాళులు

**కోదాడలో ఘనంగా అంబేద్కర్ జయంతి**

**దేశానికి వన్నె తెచ్చిన మహనీయుడు బాబాసాహెబ్**

కోదాడ టౌన్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) అస్తమించని సూర్యుడు, దేశ పునర్నిర్మాణం కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కోదాడ పట్టణంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పక్షాలు స్వచ్ఛంద సంస్థలు ,ఉద్యోగ, కుల ,విద్యార్థి, కార్మిక ,కర్షక , మహిళా సంఘాలు ప్రభుత్వ కార్యాలయాలు అంబేద్కర్ జయంతి నిర్వహించి నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ప్రపంచ దేశాల్లో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పిడతల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తన మేధాశక్తితో దేశానికి వన్నెతెచ్చిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

దిక్కుతోచని స్థితిలో ఉన్న దేశానికి దిశానిర్దేశం చేసి మార్గాన్ని చూపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని టీఎస్ యూటీఎఫ్ సూర్యపేట జిల్లా పూర్వపు అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు లు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కోదాడ మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశ కోసం జీవితాన్ని త్యాగం చేసిన అంబేద



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు....

రుద్రూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజ్యాంగ రచయిత డా. బాబా



సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అంగడి బజార్ లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, బీఎస్పీ పార్టీ నాయకులు శ్యామ్, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 :
వేసవి తాపంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకై చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు నవీన్ కుమార్ తెలిపారు. ఆదివారం



రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు మైని అరుణ్ కుమార్ జ్ఞాపకార్థం మేరకు ప్రజల దాహార్తిని తీర్చేందుకై చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వేసవికాలంలో కళ్యాపూర్ చౌరస్తాలో నుండి పలు గ్రామాలకు వెళ్లే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ నిర్వాకులు, యువత తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను రెంజల్ మండలంలో ఘనంగా



నిర్వహించారు. ఆదివారం మండలంలోని దూపల్లి, కల్యాపూర్, కునేపల్లి, బాగేపల్లి, వీరన్న గుట్ట ,రెంజల్, సాతాపూర్, బోర్గాం, తాడిబిలోలి, నీలా, అంబేద్కర్ నగర్ గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశానికి చేసినటువంటి సేవలను మరియు రాజ్యాంగాన్ని రచించిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోలపు రజిని, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, సింగల్ విండో చైర్మన్ ఇమ్రాన్, మాజీ సర్పంచులు, మాల మహానాడు రెంజల్ గ్రామ అధ్యక్షుడు గైని సాయిలు, రెంజల్ గ్రామ కమిటీ నిర్వాహకులు పవన్ కళ్యాణ్, రాము, లోకేష్, ఆయా గ్రామాల దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ లో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ..

రుద్రూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన



అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం జెడ్పిటిసి నారోజి గంగారాం చేతుల మీదుగా ప్రారంభించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 133 వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా విగ్రహం ఏర్పాటులో స్థలాన్ని ఇచ్చిన దాతలను అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు నిరడి గంగాధర్, ఉపాధ్యక్షుడు గైని సాయిబాబా, నిరడి సాయిలు, గైని సాయిలు,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పట్ల సురేష్ , సంతోష్, బాపూజీ లింగం. కుర్మజీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి వారికి హనుమాన్ స్వాముల ప్రత్యేక పూజలు

రుద్రూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో గల



మల్లయ్య గుట్ట వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారికి హనుమాన్ స్వాములు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గంగాధర్ స్వామి (ఆర్మీ), రవి స్వామి, ఉమాకాంత్ స్వామి, విగ్నేష్ స్వామి, అనిల్ స్వామి, భరత్ స్వామి, సన్నీ స్వామి, శేఖర్ స్వామి, సన్నీ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# నందిపేట్ మండల బి ఆర్ ఎస్ కు భారీ షాక్

ప్రజాజ్యోతి, నందిపేట్.
నందిపేట్ ,డొంకేశ్వర్ మండలాల పరిధిలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఆదివారం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యారు. ఇటీవలనే ఆర్మూర్ మున్సిపాలిటీ చైర్మన్ కౌన్సిలర్లు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కొద్ది రోజులలోనే నందిపేట్ మండలంలోని తాజా మాజీ ప్రజాప్రతినిధులందరూ మా కుమ్మడిగా టిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరడంతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి పెద్ద షాక్ తగిలినట్లు అవుతందని విశ్లేసకులు అంటున్నారు. ఒకరి తరువాత ఒకరు బి ఆర్ ఎస్ ను విడడం కాంగ్రెస్ లో చేరడం జరుగుతున్నది. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి యొక్క ఆపరేషన్ ఆకర్ష్ సఫలీకృతం అవుతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా ఎం పి అరవింద్ ను ఓడించాలనే దృఢ సంకల్పం తో ఉన్న వినయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసే పనిలో ఉన్నారు. బాద్గుణ మాజీ సర్పంచ్ భోజరెడ్డి, చి%శి%రాజపల్లి మాజి సర్పంచ్ గణేష్ ,తొండకూర్ మాజి సర్పంచ్ దేవన్న ,డొంకేశ్వర్ మాజి సర్పంచ్ చందు, హరిదాస్, ఖుద్వాంపూర్ మాజి సర్పంచ్ ధర్మన్న,నికాల్పుర్ మాజి సర్పంచ్ సంతోష్ రెడ్డి ,%++% నడకుడ మాజి సర్పంచ్ మరియు ఎంపీటీసీ సంజీవ్ రాజ్ , %ూాజూ% ఐలపూర్ మాజి చైర్మెన్ లక్ష్మీనారాయణ ,%ూాజూ% వన్నెల్ కె మాజి చైర్మెన్ లోక హన్మాండ్లు ,నందిపేట్ మాజి వార్డు సభ్యుడు మాన్పుర్ భూమేష్ , బి జె పి నుండి నాగుల అశోక్ ,టీడీపీ నుండి ఆయిల్ శ్రీను ,ఖుద్వాంపూర్ రహమాన్ ,మొయిన్ ఖాన్ తదితరులను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించగ ఆర్మూర్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కె జాయినింగ్ కార్యక్రమం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో నిజంసాగర్ కెనాల్ మాజీ



చైర్మెన్ యల్లా సాయి రెడ్డి ,నందిపేట్ డొంకేశ్వర్ మండలల అధ్యక్షులు మంద మహిపాల్, భూమేష్ రెడ్డి , డి సి సి ఉపాధ్యక్షులు దేగం గంగారెడ్డి ఇంద్రుడు , నాయకులు సాయినాథ్ గౌడ్ ,గోపి ,కొందూరు దేవిదాస్ తదితరులు ఉన్నారు.

# సంస్కరణలకు ఆద్యుడు డాక్టర్ అంబెడ్కర్

ఎల్లారెడ్డి ఏప్రిల్– 14( ప్రజా జ్యోతి)
సంస్కరణలకు ఆద్యుడు డాక్టర్ అంబెద్కర్ అని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా



అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ భారతదేశానికి దిశానిర్దేశం చూపిన మహనీయుడు అంబేద్కర్ జయంతికి శు భాకాంక్షలు తెలియజేశారు.నవభారత భాగ్యవిధాత జన్మదిన వేడుకలను జరుపుకోవడం మన అదృష్టమని అన్నారు.అట్టడుగు,బలహీన వర్గాల వారికోసం తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు.అంటరానితనం,కుల వివక్ష వంటి వాటిని సువిశాల భారతదేశం నుండి తరిమికొట్టే విధంగా ఆయన చేసిన కృషి కొనియాడారు.మన భవిష్యత్తు మనమే నిర్ణయించుకునేలా అందరికీ సమానంగా ఓటు హక్కును అంబేద్కర్ మనకు కల్పించారని తద్వారా దేశ భవిష్యత్తును కూడా మనమే నిర్ణయించవచ్చు అని తెలిపారు.ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను మనందరం ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ జడ్పీటీసీ గాయజోద్దీన్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, జనార్దన్ రెడ్డి,హాజర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద



అంబేద్కర్ 133వ జయంతి వేడులను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్ఞానాన్ని అక్షరంగా మార్చిన రుషి,ప్రతిక్షణం దేశం కోసమే పరితపించిన తాపసి, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం అనే రక్షణ నిచ్చిన క్రాంతదర్శి,రాజ్యాంగ నిర్మాత భారతదేశ భాగ్యవిధాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవేందర్, బాలకిషన్,మండల అధ్యక్షుడు పెద్దిడ్ల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, పట్టణ అధ్యక్షులు సతీష్,మండల ఉ పాధ్యక్షులు రాములు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులుశంకర్, సీనియర్ నాయకులు వంగపల్లి కాశి, లక్షినారాయణ, సాయిలు, అల్లం పండరి తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద లో ఘనంగా అంబేద్కర్ జయంతి

బిచ్కుంద ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో జుక్కల్ మాజీ శాసనసభ సభ్యులుహన్మంతుషిండే భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్షకునిగా సంఘసంస్కర్తగా మహామేధావిగా



విఖ్యాతుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుగాంచారని భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని అంటరాని తనంపై ఎక్కుపెట్టి పదునైన ఆయుధంలా ప్రతిక్షణాన్ని ప్రతిసందర్భాన్ని విశ్లేషిస్తూ అన్యాయాన్ని ప్రశ్నించడం సమానత్వం కోసం పోరాడడం చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మాజీ జడ్పిటిసి నల్చర్ రాజు, మహిపతి హన్మాండ్లు సెట్, బొమ్మల లక్ష్మణ్, దర్పల్ అశోక్, గాండ్ల మహేష్, నల్చర్ బాలాజీ, అవర్ శీను తదితరులు పాల్గొన్నారు

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 14.
మండలం మర్రి తండా కు చెందిన 20 మంది బిఆర్ఎస్ పార్టీ



కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కర్ నీ భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షులు నౌసి లాల్ నాయక్, సీనియర్ నాయకులు నునవత్ గణేష్ నాయక్, సదర్ నాయక్, మర్రి తండ గ్రామ అధ్యక్షులు భానోత్ శ్రీనివాస్, ధరావత్ నరేష్ నాయక్, ప్రవీణ్ నాయక్ నాయక్, వీడీసీ చైర్మన్ రెడ్డ నాయక్, బనాజీ నాయక్, దర్యా నాయక్, వార్డ్ మెంబర్ రవి శంకర్, నాయక్ సర్య నాయక్, రామ్సింగ్ నాయక్, యమునా, భాయ్ రాజు నాయక్, దేవి సింగ్ నాయక్, షిత్యనాయక్, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నాగిరెడ్డిపేట ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )
మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా అంబేద్కర్ యువజన సభ్యులు,గ్రామ పెద్దలు గ్రామస్థులు పోచారం గ్రామం నుండి ఆత్మకూర్ గేటు వరకు పెద్ద ఎత్తున కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.
ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సభ్యులు,గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు.
ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా



తీసుకోవాలన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు గురించి కొనిఆడారు ఈ కార్యక్రమంలో నాయకులు దివిటీ రాజదాస్ ,శ్రీధర్ గౌడ్,విఠల్ రెడ్డి ,రామచంద్ర రెడ్డి ,బోయిని విఠల్ ,దివిటీ కిష్టయ్య శేఖర్ సుధాకర్ ,ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్,షాహీద్ పాషా ,ఇమాం ,గులాం హుస్సేన్ ,మధు,అంబెద్కర్ సంఘనాయకులు నీరుడి రాజు,ఆత్మకూర్ బాబు రావు మిద్దె బాబు రావు, జీవరత్నం,,పోచయ్య, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యకర్తలే నా బలం.. బలగం

**–కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.. కంటికి రెప్పలా కాపాడుకుంటా: ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

నాగిరెడ్డిపేట ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )
నా బలం, బలగం పార్టీ కార్యకర్తలేనని, కార్యకర్తలు సైనికుల్లా



పనిచేయాలని ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు . ఆదివారం మండలంలోని బంజారా గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి పాలనా మీద అసెంబ్లీ లో భయం లేకుండా లెక్కలతో వారికీ సమాధానం ఇచ్చానని ఇదే బీబీ పాటిల్ గత పదేండ్లు ఉండి నియోజక వర్గానికి ఏమైనా అభివృద్ధి చేశాడా ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు గెలించిన నాలుగు నెలల్లో ఏల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా 248 బోర్లను తవ్వించానని నాలుగు నెలల్లోనే రూ. నియోజక వర్గానికి 128 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశానన్నారు. బీఆర్ఎస్, బిజెపిల అవినీతి అసమర్థ పాలనను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. రానున్న 24 రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని ఆయన సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అందరికీ సమ న్యాయం జరుగుతుందన్నారు.
జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ఒక బిజినెస్ పాటిల్ అని తన స్వంత బిజినెస్లను కాపాడుకోవడానికి మాత్రమే బిఆర్ఎస్ ను విడి బిజెపి పార్టీలో చేరాడని జహీరాబాద్ అభివృద్ధి కోసం కాదని జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలను మళ్లీ మోసం చేయడానికి రంగు మార్చి వస్తున్నారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మండిపడ్డారు.గత పదేండ్లలో నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో తిరగని బీబీ పాటిల్ కి బై బై చెప్పాలని మన గ్రామానికి వస్తే ఎం అభివృద్ధి చేసావు ఇప్పుడు మళ్లీ ఏం మొహం పెట్టుకొని వస్తున్నావని అడగాలన్నారు .పార్లమెంట్ ఎన్నికలలో బీబీ పాటిల్ కు నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.ఎంపీగా ఉన్నప్పుడు ఏ ఒక్క గ్రామంలో తిరగలేదు కానీ ఇప్పుడు మళ్లీ ప్రజల వద్దకు వెళ్లి ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి అయినా సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,డిసిప్లీనరీ కమిటీ మెంబర్స్ రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి బీబోయిని విఠల్ ,మండల ,కోఆర్డినేటర్ నర్సింహా రెడ్డి ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్ ,నాయకులు సుధాకర్, శేఖర్,కోనేరు కుమార్ షాహిద్ పాషా ,ఇమామ్,గులాం హుస్సేన్ మధు,మునిగేపల్లి సంగయ్య,పర్వత రావు సంతోష్, సంజీవులు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచంచ రత్న డా. బిఆర్ అంబేద్కర్

**–ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్**

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14.
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్





హార్ట్స్ ఆర్గనైజేషన్ ఎన్జీవో అధ్వర్యంలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన పిడిత్ వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ కేవలం భారతదేశానికి మాత్రమే రత్నం కాదని, ఆయన ప్రపంచ మేధావి కావున ప్రపంచ రత్న అని కొనియాడారు. బాబా సాహెబ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతి నిధులు సంతోష్ రెడ్డి, కళ్యాణ్, సుభాష్ , మౌనిక, పూజిత,నవనీత, శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి అభివృద్ధి సాధిద్దాం
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):

భారత రత్న , రాజ్యంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ,ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా జిల్లాలోని రైల్వే స్టేసన్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్ పి కొట్టిరేడ్డి లతో కలిసి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14న 1891 సం. లో దళిత కుటుంబం లో జన్మించారని, ఉన్నత విద్యనూ అభ్యసించి మొట్టమొదటి భారతీయుడు గా , న్యాయ వాదిగా సేవలందించారని అన్నారు. దళిత సమాజానికి సేవ చేయటంలో జీవితం మొత్తం కృషి చేశారని , భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రపంచంలోనే ఉత్తమమైన రాజ్యాంగాన్ని బారత దేశానికి అందించిన గొప్ప మహానీయుడని వారి యొక్క జీవితం మనకందరికీ స్ఫూర్తి ధాయకమన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను స్ఫూర్తి గా తీసుకొని వారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ సేవ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సి సంక్షేమ అధికారి అభివృధి అధికారి మల్లేశం, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్ , ఇడి ఎస్సీ కార్పొరేషన్ బాబు మోజస్, ఏ ఎస్ డబ్ల్యూ ఉమాపతి , జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు.

పరిగి, ఏప్రిల్ 14 : (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణ కేంద్రంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహెూన్నతమైనదని, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దార్మనికత మూలంగానే రాజ్యాంగ బద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. బాబాసాహెబ్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం సబ్బ%శీ%డ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు వినమ్ర నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్స్ బొంబాయి నాగేశ్వర్, ఎదిరే కృష్ణ, తంగడపల్లి వెంకటేష్, అర్చన రవికుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, యువ నాయకులు రామన్న మాదిగ, అనేం నర్సిములు, ఆసిఫ్, గౌస్ పాషా, యూసఫ్, శ్రీశైలం, జంగయ్య, దోమ శ్రీశైలం వివిధ ప్రభుత్వ సంఘాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం

- జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం అని వికారాబాద్ జిల్లా





టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని రైల్వేస్టేషన్ దగ్గర ఎన్నెపల్లిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని దారపోశారన్నారు. దేశ భవిష్యత్ అవసరాలను ముందే ఊహించి, వాటి పరిష్కార మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడని కొనియాడారు. అంబేద్కర్ ను స్మరించుకొని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, అందుకు అనుగుణంగా ముందుకు సాగటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

-అసమనతలు తొలగిద్దాం. -మహనీయుల ఆశయాలు నెరవేరుద్దాం
-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



జయంతిని ప్రజా సంఘాలు, మైనార్టీ సంఘాలు, విద్యార్థి సంఘాల, పలు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం అనంతరం ప్రపంచానికే ఆదర్శవంతమైన లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో ముగ్గురు మహనీయులకు పురుడు పోసిన మాసంగా గుర్తుండి పోతుందని చెప్పారు. నెల రోజుల పాటు ఊరు వాడ వారి ఆశయాలు లక్ష్యాలను తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మన మధ్య జరుపుకోవడం అదృష్టంగా అనుభవిస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరు అయన అడుగుజాడల్లో నడిచి రాజ్యాంగం తెచ్చిపెట్టిన సర్వహక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉదన్నారు. మహనీయుల జయంతి రోజునే కాకుండా నిరంతరాయముగా వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్,తాండూర్ కౌన్సిలర్లు సోమశేఖర్, ప్రభాకర్ గౌడ్, నీరాజ రెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, నర్సింలు, స్వామిదాస్,బలరాం, వై రాములు దాస్, నర్సిములు, రఘు,లచ్చప్ప దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లాల్ సింగ్ తండా గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్గొన్న గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

పరిగి, ఏప్రిల్ 14 : (ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ కార్యాలయం ఎదుట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ భారతదేశం యొక్క దిక్సూచి ఆయన జయంతిని జరుపుకోవాలని ప్రతి భారతీయుడి హక్కు అని, కులమత బేధాలు లేకుండా సమానత్వం కోసం ఓటు అనే ఆయుధాన్ని సమానంగా కల్పించిన మహా మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన సతీమణి రమాబాయి అంబేద్కర్ కి తోడుగా ఉంటూ ఆయనను ముందు నడిపించినటువంటి గొప్ప స్త్రీ గురించి కూడా మహిళలు తెలుసుకోవాలని తెలిపారు. ఇప్పుడు సమ సమాజంలో అంబేద్కర్ ఆలోచన విధానాలు ప్రతి ఒక్కరికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన విద్యార్థి సంఘం



వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ , జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ సూపర్వైజర్ యశ్వంత్ బలేరావ్, అంకుష్, దినేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని ఇంటి ఓనర్లకు జీహెచ్ఎంసీ శుభవార్త

ఏప్రిల్ 30లోగా ఇంటి టాక్స్ చెల్లిస్తే 5 పర్సెంట్ రాయితీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):

కొత్త ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా.. ఆస్తి పన్ను వసూళ్లకోసం "ఎర్లీ బర్డ్" స్కీమ్ ప్రవేశపెట్టింది. ప్రతీ ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా.. రాయితీని వినియోగించుకోవాలని ప్రజలకు సూచిస్తోంది."ఎర్లీ బర్డ్" పథకం ద్వారా 800 కోట్ల పన్నులు వసూలు చేయాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ డబ్బు ద్వారా బల్దియా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని భావిస్తోంది. అనుకున్న మేరకు పన్ను వసూళ్లు జరిగితే.. ఆర్థిక ఇబ్బందుల నుంచి కొంత మేర రిలీఫ్ లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.ఆర్థిక సంవత్సరం టార్గెట్ ఇదీ..

జీహెచ్ఎంసీ పరిధిలో దాదాపు 19లక్షల నిర్మాణాలున్నట్టు అంచనా. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.2,500 కోట్ల ట్యాక్స్ వసూలు చేయాలన్నది బల్దియా లక్ష్యం. అయితే.. ఇందులో సాధ్యమైనంత ఎక్కువ మొత్తాన్ని ఈ ఏప్రిల్ నెలలోనే "ఎర్లీబర్డ్" పథకం ద్వారా వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు రెవెన్యూ విభాగంలోని జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. నగరంలో నాలాలు, రహదారుల మరమ్మతులు, డైలీ పారిశుధ్య పనులు, ఫ్లైఓవర్ల నిర్మాణం వంటి పనుల కోసం ఈ ఆదాయాన్ని వినియోగించాలని జీహెచ్ఎంసీ చూస్తోంది."ఎర్లీ బర్డ్" ద్వారా రిబేట్..సాధ్యమైనంత ఎక్కువ పన్ను ఏప్రిల్ మాసంలోనే వసూలు చేయాలని భావిస్తున్న జీహెచ్ఎంసీ ఎర్లీ బర్డ్ పథకాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కోరుతోంది. ఈ పథకంలో భాగంగా ముందస్తుగా పన్ను చెల్లించిన వారికి 5 శాతం రాయితీ లభిస్తుందని ప్రకటించింది.ఈ సౌలభ్యం ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపింది.నగరవాసులు ఎప్పటిలాగనే.. ఈ ఏడాది కూడా రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బల్దియా కమిషనర్ రోనాల్డ్ రాస్ కోరుతున్నారు.ట్రేడ్ లైసెన్సులతో ఆదాయం..గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ దాకా.. 1 లక్షా 6 వేల 333 ట్రేడ్ లైసెన్సులను బల్దియా జారీ చేసింది. ఇందులో 54 వేల 744 లైసెన్సులు ఆ ఏడాది కొత్తగా ఇచ్చినవి. మిగిలినవి రెన్యూవల్ చేసినవి. కొత్త లైసెన్సులు పెరగడం వల్ల జీహెచ్ఎంసీకి ఆదాయం ఎక్కువగా సమకూరింది. అధికారులు, సహాయ అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెడితే.. ఈ ఏడాది కూడా మరిన్ని కొత్త లైసెన్సులు జారీ చేయొచ్చని జీహెచ్ఎంసీ అంచనా వేస్తోంది. హైదరాబాద్‌లో ఇంటి ఓనర్లకు బిగ్ అలర్ట్ - అలా చేశారంటే భారీ జరిమానా చెల్లించుకోక తప్పదు!

## సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్





సంస్కరణలకు ఆద్యుడని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి కొనియాడారు. ఆదివారం కొత్తూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని ఆయన పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, మాజీ వార్డ్ సభ్యుడు రాజు గౌడ్,మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్, మాజీ పిఎస్సిఎస్ డైరెక్టర్ పాండు,రాములు గౌడ్, బోకుల శ్రీరాములు,శేఖర్, నరేందర్,సుధాకర్,పాపిరెడ్డి, దామోదర్ రెడ్డి,దయనంద్ రెడ్డి, రవి నాయక్,చిర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**జయంతి వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**

కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)

సమాజ మార్పు కోసం అంబేద్కర్ కలలుగన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేద్దామని కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం





నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరిచిన హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం నేటి యువత పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. నేటి యువత జీవితంలో కాలయాపన చేయకుండా చదువులలో రాణిస్తూ మంచి భవిష్యత్తు కోసం పని చేయాలన్నారు. అణ గారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసిన యోధుడన్నారు.ఆయన సూచించిన మార్గంలో యువత నడవవలసిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్

- అభినందించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి): వికారాబాద్ న్యాయస్థానం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన ఎం. అశోక్ కుమార్ ని ఆదివారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే



డాక్టర్ మెతుకు ఆనంద్ అభినందించారు. ఈ సందర్భంగా పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రామస్వామి, కృష్ణ, రాములు, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి నాయకులు మూర్తుజా అలీ, మల్లేశం, కిషోర్, మల్లేష్, బుచ్చి రెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, శివరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

పరిగి, ఏప్రిల్ 14 : (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమొక్రసీ పరిగి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి



మల్లేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, విద్యావేత్త మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత భారతరత్న అంబేద్కర్ అని అన్నారు. అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే అంబేద్కర్ యొక్క ఆశయాలను కొనసాగించడం అవుతుందని, అంబేద్కర్ కలలు కన్న సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తూ కుల ఉన్మాదానికి మత ఉన్మాదానికి ప్రైవేట్ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యా వైద్యం ఉచితంగా అందేలాగా చేయాలని అన్నారు. అదే విధంగా ఉపాధితో పాటు, రాజకీయ, ఆర్థిక సామాజిక సమానత్వానికై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు జే శివకుమార్, కె బసిరెడ్డి, బి రమేష్, హెచ్. జంగయ్య, కె సత్యయ్య, శరీఫ్, ఆర్ శ్రీనివాస్ బి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా నందిగామ అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నందిగామ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)

షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ అయ్యప్ప సన్నిధిలో అయ్యప్ప స్వామి



పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసారు, పూజ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి మరియు నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం: బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14)ప్రజాజ్యోతి):

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం కృషి చేద్దామని బిజెపి రాష్ట్ర నాయకులు,'జనం కోసం'అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చందానగర్ లో బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాటాడుతూ%ొ% అంబేద్కర్ ఆశించిన ఫలితాలు నేటికీ రాకపోవడానికి కారణాన్ని శోధించాల్సిన అవసరం ఉందని, ఆ దిశలో మరింత కృషి జరగాల్సిన అవసరం మరింత ఉందని కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో అర్జున్, జ్ఞానేశ్వర్ తో పాటు అనేక దళిత సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి)
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని గొప్ప ప్రజ్ఞశాలి అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు . ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరు కాగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు జ్యోతి ప్రజ్వలన చేయగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం పంచశీల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గం నుండి గొప్ప మేధావిగా పేరుపొందిన బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధాశక్తిని ఉపయోగించి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా నేడు అమలవుతున్న చట్టాలు అంబేద్కర్ చలువేనని అన్నారు. అంబేద్కర్ అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడని, అట్టడుగు అన గారిన వర్గాల అభ్యున్నతి అభివృద్ధి కోసం రిజర్వేషన్లు కూడా సాధించిపెట్టిన ఘనత బిఆర్ అంబేద్కర్ దేనని కొనియాడారు. నేడు భారత దేశంలో ప్రజాస్వామ్యం



పరిరక్షించబడుతుందంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనని అలాంటి గొప్ప మేధాశక్తిగల నాయకుని జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ, అంబేద్కర్ ప్రపంచ మేధావులలో గొప్ప మేధావిగా గుర్తింపబడ్డాడని ఈరోజు అంటరానితనం నిరక్షరాస్యత రాజకీయ రంగాలలో రిజర్వేషన్ పొందుతున్నారంటే అంబేద్కర్ బిక్షే నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపల స్వరూప ప్రకాష్ రావు, మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్, కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నేతలు అమి రి శెట్టి రాజలింగం, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, సంకనపల్లి లక్ష్మణ్, చిలుక రాజేశం, మంథని రమేష్, ఆర్నకొండ నరసయ్య, రుద్రారపు నరసయ్య, భారసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, మేనేజర్ అలీముద్దీన్, మున్సిపల్ సిబ్బంది విజయ్ , శ్రావణ్, రాజు, తో పాటు పలువురు పాల్గొన్నారు

## అంబేద్కర్ అందరివాడు

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికో, కులానికి సంబందించిన వాడు కాదని అందరి వాడని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ



మేరకు ఆదివారం ఎన్టిపిసి సెంటర్లో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్‌ను విశ్వ మానవుడిగా ప్రపంచమంతా గుర్తిస్తుందని తెలిపారు. కొలంబియా, జపాన్ వంటి యూనివర్సిటీల్లో అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేయడం అందుకు నిదర్శనమని అన్నారు. అంబేద్కర్ తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారని, ప్రపంచానికి ఒక దిక్సూచిగా మారిన అంబేద్కర్‌ను కులం ప్రతిపాదికగా గుర్తించడం భావ్యం కాదన్నారు. ఆధునిక భారతదేశ వ్యవస్థాపక నిర్మాతగా ఆయనను చెప్పుకొవచ్చని అన్నారు. బలహీనులకు అధికారం వస్తే బలవంతుడు ఆధిపత్యాన్ని తొలగించవచ్చని నమ్మిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడే విద్యపరంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేరేలా సమాజంలో మార్పులు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, చీదురు వసంతరావు, దుర్గం లింగయ్య, కమ్మగిరి శ్రీకాంత్, ఈదునూరి స్వరాజ్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీరుపూర్ మండలంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు



బీరుపూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):
బీరుపూర్ మండలం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సింహులపల్లి ఇందిరానగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు, తహాశీల్దార్ నరేష్, ఎంపీడీవో లచ్చాలు, ఎస్సై గౌతమ్ పోవర్, చేరుపూరి శుభాష్, అడెపు తిరుపతి, ఎంపీటీసీ ఎడ్ల సృజన సూశీన్, మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్, పూదూరి శేఖర్, పూదూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ కు ఘనంగా నివాలులు అర్పించిన బీసీ నాయకులు

ప్రజా జ్యోతి కరీంనగర్:
133వ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం



కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి, భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా , విద్యా మరియు సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు అని తెలిపారు. ప్రజలు విద్యా ద్వారా ప్రయోజకులై దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరుకున్న వ్యక్తి అని అన్నారు. తన ఆశయాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

ప్రజాజ్యోతి, శంకరపట్నం: శంకరపట్నం మండల పరిధిలో గ్రామాల్లో కేంద్రంలో తాసిల్దార్ అనుపమ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనుపమ రావు మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించితే భారత రాజ్యాంగాన్ని కాపాడినట్లే అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహాన్ని అందించండి

ముఖ్యమంత్రి కి ట్రస్మా వినతి

గోదావరిఖని, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)
పాఠశాలలకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహాన్ని అందించాలని ట్రస్మా విజ్ఞప్తి చేసింది . ఈ మేరకు రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ట్రస్మా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు .ప్రైవేట్ పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వినతిపవిత్రంలో పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ పాఠశాలతో ప్రైవేట్ పాఠశాలలను కూడా అదే దృష్టితో చూడడం బాధాకరామని విచారం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. వ్యాపార రంగాలకు వసూలు చేసే ప్రాపర్టీ టాక్స్ కాకుండా సేవా రంగం వర్తించే టాక్స్ వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న విద్యుత్ బిల్లును సెకండ్ క్యాటగిరి నుంచి సెవెంత్ కేటగిరీకి మార్చాలని, వైద్యశాలలో కల్పిస్తున్న చట్టపరమైన రక్షణ ప్రైవేట్ పాఠశాలలకు కల్పించాలని, చాలిచాలని వేతనాలతో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న అర్హులైన ప్రతి ప్రైవేటు ఉపాధ్యాయుడికి హెల్త్ కార్డు ఇవ్వాలని, ఉచిత గృహ నిర్మాణం స్కీం మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న కఠినమైన విద్యా చట్టాలను సరలీకృతం చేయాలని, అన్ని జిల్లాల్లో కామన్ ఎగ్జామ్ ఫీజు వసూలు చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి



చేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని , త్వరలో పరిష్కారం అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు రవీందర్ రెడ్డి చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ జనరల్ సెక్రటరీ అరుకాల రామచంద్రారెడ్డి ఉన్నారు

## విశ్వమానవుడు డా.బి.ఆర్ అంబేడ్కర్

-మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
-ఊరూరా బాబా సాహెబ్‌కు ఘన నివాళి
-జైభీమ్ నినాదాలతో మార్మోగిన పల్లెలు
-పలు చోట్ల బైక్ ర్యాలీలు
- పూల మాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):
నవభారత వైతాళికుడు..విశ్వమానవుడు..సామాజిక సమతా స్ఫూర్తి..సమున్నత విజ్ఞాన మూర్తి..బడుగుల దీప్తి..అణగారిన వర్గాల ఆశాజ్యోతి..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు కొడిమ్యాల మండల వ్యాప్తంగా ఆదివారం వైభవంగా జరిగాయి.వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,పలు పార్టీల నేతలు,అధికారులు,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఊరూరా పండుగ వాతావరణం తలపించగా



జైభీమ్ నినాదాలతో పల్లెలు మార్మోగాయి.పలుచోట్ల యువకులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.సమాజంలో అసమానతలు రూపుమాపి సమసమాజ స్థాపన కోసం,అణిచివేయబడిన అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని ఆయన కీర్తిని పలువురు కొనియాడారు.గుండు రాజ్ కుమార్,గడ్డం జీవన్ రెడ్డి,కొత్తూరి సతీష్,గుడికందుల మహేష్, వివిధ పార్టీల నాయకులు,అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒంటి చేత్తో చక్రం తిప్పుతున్న మంత్రి శ్రీధర్ బాబు

కాంగ్రెస్ ఖాతాలో పడనున్న పెద్దపల్లి ఎంపి స్థానం

మంథని,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)
పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ విజయం ఖాయం అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.ఈ నెల 13న మంథని లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక



సమావేశంలో ఈ విషయం స్పష్టంగా కనిపించింది.అదే వేదికపై మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 25వ వర్ధంతి కూడా జరిగింది.ఈ సన్నాహక సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శాసనసభ నియోజక వర్గాలకు చెందిన ఏడుగురు శాసన సభ్యులు ఒకే వేదికను ఉత్సాహంగా పంచుకున్నారు. గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని శాసనసభ్యులు వేదికపై నుంచి పిలుపునిచ్చారు. సన్నాహక సభ ఒక పండగ వాతావరణం లో జరిగింది. కార్యకర్తలు సమరోత్సాహంతో తమ తమ ప్రాంతాలకు వెళ్లిపోయారు.



**సీనియర్లను కాదని కొత్త యువ నాయకుని ఎంపిక:**
పెద్దపల్లి లోక్ సభ ఎస్సీలకు రిజర్వుడు చేయబడింది. ఎన్నికల బరిలో సీనియర్లను కాదని మాల సామాజిక వర్గానికి చెందిన కొత్త నేతను బరిలోకి దింపాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. అనుకున్నట్లుగానే గడ్డం వంశీకృష్ణను అభ్యర్థిగా ఖరారు చేసింది.

**పారిశ్రామిక ప్రాంతం పై (కాకా) ప్రభావం:**
గడ్డం వెంకటస్వామి (కాక) రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వంశీకృష్ణను ఎన్నికల బరిలో నిలిపింది. అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్ పార్టీ ఆచితూచి వ్యవహరించిందనే అందరూ భావిస్తున్నారు. వంశీకృష్ణ తాత అయినటువంటి గడ్డం వెంకటస్వామి (కాక) పెద్దపల్లి ప్రాంతంలో సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ప్రభావం ఈ ప్రాంతంలో చాలా ఉంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మొదలుకొని గోదావరిఖని వరకు ఆయన ముద్ర ఉన్నది.అప్పుల్లో కూరుకపోయి మూతపడే దశకు వచ్చిన సింగరేణికి కేంద్రం నుంచి 450 కోట్ల రూపాయలు సహాయం అందించి ఈ ప్రాంతంలో ఎంతోమంది కార్మికులకు ఆయన జీవితాన్ని అందించిన ఘనత (కాక) వెంకటస్వామిది. కాక కుమారుడు వివేకానంద కూడా ఒక మారు పార్లమెంటు సభ్యునిగా ఈ ప్రాంతంలో పనిచేశాడు. ఆయన కూడా ఈ ప్రాంతానికి సుపరిచితుడు. గడ్డం వంశి పెదనాన్న చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడా కొనసాగారు. కాక కుటుంబానికి ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధం, పరిచయాలు ఇవన్నీ బేరీజులు వేసిన తర్వాతనే గడ్డం వంశీని ఫైనల్ చేశారని టాక్ ఉంది.

**అంతా మంత్రిపైనే భారం:**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైనే భారమంతా అనే టాక్ వినిపిస్తోంది. పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థులుగా బి.ఆర్.ఎస్ నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ (మాల) బిజెపి నుంచి గోమాస శ్రీనివాస్ (నేతకాని/మాల ఉప కులం) కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీకృష్ణ (మాల) పోటీలో ఉన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో మొత్తం 15 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మెజారిటీ ఓటర్లు సింగరేణి కార్మికులు. సింగరేణి కార్మికులతో మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పేరుకు ఇక్కడ ముక్కోన పోటీ అయినా, ప్రధాన పోటీ బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య ఉంటుంది. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారు కావడం వారంతా ఒకే తాటిపై ఉ ఒడడం తమ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలనే పట్టుదలతో ఉ ఒడడంతో కాంగ్రెస్ కు గెలుపు నల్లేరు మీద నడకలా మారింది. శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర మంత్రి కావడంతో సహచర సాధన సభ్యులు పూర్తి సహకారం అందిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ సీటు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తన రాజకీయ చాణక్యం ప్రదర్శిస్తూ ఎన్నికల సమరంలో ముందుకు పోతున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 14 మంది ఎంపీలను గెలుచుకోవాలని టార్గెట్ నిర్ణయించు కోవడంతో మొదటి గెలుపు పెద్దపల్లి నుంచే తమ ఖాతాలో వేసుకోవాలనే పట్టుదలతో శ్రీధర్ బాబు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..

ప్రజాజ్యోతి కరీంనగర్:
బాల్యం నుండి ఎన్నో అవమానలు ఎదుర్కొంటూ ఉన్నత విద్యాభ్యాసం చేసి దేశానికి రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవిత ప్రస్థానం అందరికి ఆదర్శ ప్రాయమని బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజాస్వామ్యం అంటే రక్తపాత రహితంగా ప్రజల ఆర్థిక సామాజిక జీవితాలలో సృజనాత్మక మార్పులు తెచ్చే ప్రభుత్వ వ్యవస్థ అని అభివర్ణించారు. సాంఘిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం ఉ ఒడదని బాబా సాహెబ్ అంబేద్కర్



భావించారని మీసాల మల్లిక్ అన్నారు. కుల వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యానికి పెద్ద అవరోధమని ఆ రోజుల్లోనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆరోజుల్లోనే చెప్పారు. ప్రజాస్వామ్యం అనేది పార్లమెంటులోనూ ప్రభుత్వంలోనో ఉండదని సమాజంలో మాత్రమే ఉంటుందని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. అంబేద్కర్ యొక్క ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా మీసాల మల్లిక్ కోరారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి)
భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మండలంలోని రాముని పల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మీసా సత్యనారాయణ కార్యదర్శి శివకుమార్ గ్రామ ప్రత్యేక అధికారి సంపత్ శనిగారపు రాము ఆవునూరి బాలకృష్ణ రాజు లింగయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి.

ఈరోజు భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




133వ జయంతి ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.... దేశ పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం రాజ్యాంగం ద్వారా కల్పించిన గొప్ప ప్రపంచ జ్ఞాని అని, అందుకే ఆయనకి భారతరత్న గౌరవించిందని, అన్నగారిని వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అన్నగారిని వర్గాల ప్రజలందరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్, చాట్ల రవికుమార్, రాస మల్ల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, కోటా ప్రభాకర్, సామాజిక ఉద్యమ నాయకులు ఈటె రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్-142 యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్వంచ, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ -142 ఆధ్వర్యంలో ఆదివారం కేటీపీఎస్ ఏ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా




నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు పాల్గొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న క్రమంలో చట్టసభలలో విద్యా, ఉద్యోగ నియామకాలలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లను నేటికి క్రమం తప్పకుండా అమలు జరుగుతున్నాయని రామారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసచారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, పబ్బు శ్రీహరి, ఎం శివరాం, ప్రకాష్, తొళ్ళెం కోటేశ్వరరావు, రమేష్, లక్ పతి, బాబురావు, ఉపేందర్, జవహర్ లాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత గద్దల రమేష్

పాల్వంచ, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :

బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పాల్వంచ మండల పరిధిలోని దంతెలబోర గ్రామంలో



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ.. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జినుగు నాగరాజు, గుర్రం నరేష్, దాసరి వేణు, పూర్ణ, భాస్కర్, శేషయ్య, పురుషోత్తం, నాగరాజు, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 32 సంవత్సరాల తర్వాత కలిసి వెల్లివిరిసిన స్నేహబంధం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:

ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 పదవ తరగతి బ్యాచ్ 32 సంవత్సరాల తర్వాత జమలాపురంలో రెడ్డి కళ్యాణ మండపంలో గెట్ టుగెదర్ అయ్యారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు కలిసి చదువుకున్న రోజులునీ గతకలపు మధుర స్మృతులు గుర్తుతెచ్చుకొని ఆహ్లాదకర వాతావరణములోకి సృష్టించారు. కొంతమంది మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్క బ్యాచ్ ప్రతి సంవత్సరం కలుసుకొని స్నేహితుల కష్టసుఖాలను పంచుకుంటే ఎన్నో బాధలు తొలగిపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిల నరసింహారావు, బుర్ర వెంకటనారాయణ, నందిగాం వెంకట్ , నంద్రు వెంకటేశ్వరరావు, మువ్వల శ్రీను, మల్లికార్జునరావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, నరేంద్ర, ఉపేంద్ర, మురళి, నాగేంద్రమ్మ, కృష్ణకుమారి, నాగవేణి, రహీమున్నీసా, సుకన్య, సుభద్ర, నాగరాణి, పార్వతి, నాగ మల్లేశ్వరి, గోపాలరావు, కృష్ణయ్య, ఖాదర్ జానీ, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్ : జిల్లా కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :

అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయుధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహనీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహానీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్యా, జిల్లా అన్ని శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

దేశం లో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్

ప్రజల్ని చైతన్య పర్చి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

అండగా ఉంటా ఆశీర్వదించండి

మధిర ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి

ఆరు గ్యారంటీల పేరు తో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎండగట్టి, బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి మధిర లో



నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలిపించుకోవాలన్నారు. ఏనాడు పార్లమెంట్ లో తెలంగాణ ప్రయోజనాలు గురించి మాట్లాడని ఆ రెండు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. రైతు కష్టాలు దగ్గరగా చూశానని, ఎప్పుడొచ్చినా మీ కోసం నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని, అందరికీ అందుబాటులో ఉంటానని, మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకొని, మద్దతుగా నిలవాలన్నారు. బూత్ స్థాయిలో ప్రణాళికతో పని చేసి, మెజార్టీ సాధించాలన్నారు. చేసిన అభివృద్ధి ని వివరించి,కాంగ్రెస్ మోసంపై ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణ గొంతుకనై పార్లమెంట్ లో జిల్లా వాణిని వినిపిస్తామని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నామను , వద్దిరాజు రవిచంద్ర ను వ్యాపార ప్రముఖులు శాలువా తో సన్మానించారు. అలాగే ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా నామ అభినందించి, శాలువా తో సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా



మధుసూదన్ , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , తాళ్లూరి జీవన్, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, పట్టణ పార్టీ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, మొండితోక జయకర్, బిక్కి ప్రసాద్, అరిగె శ్రీనివాసరావు, బి. భాస్కర్ రెడ్డి, శీలం విద్యాలత, వెంకటరెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, అప్పారావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కూన నరేంద్రరెడ్డి, చావా వేణు, మాధవి, రజనీ, ఇక్బాల్ తదితర కౌన్సిలర్లు, పట్టణ, మండల నాయకులు , మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎస్పీ రోహిత్

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :

డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు,రమేష్, కరుణాకర్ మరియు ఆర్ఐలు రవి,నరసింహారావు,సుధాకర్,కృష్ణారావు, నాగేశ్వరరావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్

-అంబేద్కర్ గొప్ప మేధావి- జిల్లా కలెక్టర్. -అంబేద్కర్ మార్గం ఆదర్శనీయం- జిల్లా కలెక్టర్.

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, వారు చూపిన



మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. చాలా దేశాల్లో రాజ్యాంగం కొత్త తరాలకు కాలం చెల్లినదిగా మారడంతో తిరిగి క్రొత్త రాజ్యాంగ రూపకల్పన చేశారని, మన భారత రాజ్యాంగం నేటికి అనుసరణీయంగా ఉండి, ఒక దిక్సూచి గా ఉందని అన్నారు. రాజ్యాంగం మేరకు క్రొత్త రాష్ట్రాలు, తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప మేధావి అని, రాజకీయవేత్త, సామాజికవేత్త, ఆర్థికవేత్త, గొప్ప స్కాలర్ అని కొనియాడారు. ఆయన ఎన్ని పుస్తకాలు రచించారని, విషయ పరిజ్ఞానంలో ఎంతో లోతుకు వెళ్లి, పరిశోధన చేసేవారని, అందరికి అర్థం అయ్యేలా ఆయన రచనలు ఉన్నాయని, మరెవ్వరూ ఇలా లేరని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి సంవత్సరం డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఒక పుస్తకం చదవాలని అనుకున్నానని, దీనిని అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితమే ఒక సందేశమని ఆయన అన్నారు. చిన్నతనంలో తాను పడ్డ కష్టాలు మరొకరు పడకూడదని, రాజ్యాంగంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన అన్నారు. చాలా దేశాల్లో ఇప్పటికి అందరికి ఓటుహక్కు లేదని, రాజ్యాంగం లోనే అందరికి సమానత్వం, అందరికి ఓటుహక్కు కల్పించారని అన్నారు. కుల, మత, ధన, అక్షరాస్యత అని ఎలాంటి బేధాలు లేకుండా అందరికీ ఓటుహక్కు కల్పన ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు ఇచ్చిందని, రాజ్యాంగం మనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మనం రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు, ప్రదర్శనగా వచ్చిన ప్రజా సంఘాలు

ఖమ్మం ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి.

ఈ సందర్భంగా ముత్త మాల ప్రసాద్ గారు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన ఆ మహానుభావునికి ఎంతగానో మనం రుణపడి ఉన్నామని ఆశయాలను కాపాడుకోవాలని వాటిలో ప్రధానంగా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని సమ సమాజ నిర్మాణాన్ని నిర్మించుకోవాలని రక్షించుకోవాలని ఆయన గారి బాటలో మనందరం పయనించాలని




తెలియజేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో ఇంకా అసమానతలు ఎక్కువైనాయని నిరుద్యోగం ఎక్కువైందని అంటరానితనం పెరిగిపోతున్నదని సామాజిక అంతరాలు ఇంకా ఎక్కువ అయ్యాయి. దీనికి పాలించే పాలకులే కారణమని కావున ప్రజలందరూ చైతన్యవంతువై ఈ సమాజంలో మార్పు కోసం తమవంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రా .శ్రీనివాసరావు, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ , నందిపాటి మనోహర్, బషీర్ ,నవీన్ ప్రవీణ్ ,మాచర్ల భారతి బో డపట్ల వెంకన్న, చిరంజీవి సాగర్ , మాచర్ల గోపాల్ .ఆర్ ప్రకాష్, బిక్ష%శీ%, అమరావతి, బండారు రమేష్, విప్లవ కుమార్, సత్యనారాయణ, ఉపేందర్, రామనాథం. తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్

మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ దిక్సూచి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, తిరుమలాయపాలెం, పిండిప్రోలు, బీరోలు, బచ్చోడు, కాకరవాయి, హస్నాబాద్, సుబ్లేడ్, జల్లేపల్లి, ఏలువారిగూడెం, వెదుళ్ల చెరువు, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహొన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, గుంతేటి వెంకటేశ్వర్లు, గుంతేటి చిరంజీవి, దామల్ల పాపారావు, గుంతేటి రామస్వామి, పప్పుల శ్రీనివాసరావు, కందుల నరేష్ సిరిగద్దె ఉపేందర్, కొత్త బాలాజీ, గద్దల విజయ్, గుడిబండ్ల సాల్మన్, గుంతేటి పిచ్చయ్య, మాజీ జెడ్పిటిసి కొప్పుల అశోక్, జమ్మి జయపాల్, మందడి ఇజ్రాయిల్, కామల్ల విజయ్ కుమార్, మాజీ సర్పంచి ఏడుకొండలు, ఎంపీటీసీ గోళ్ళ రేణుక లింగయ్య, చీమ ఉపేందర్, జక్కుల రాజేష్,గొలుసు ఉపేందర్, మట్టి దుర్గ, దుంపల నవీన్, పూజ వెంకటరత్నం, పదముత్తుం, కిరణ్ కుమార్ కొమ్ము రాఘవులు, పదముత్తుం ప్రసాద్, పదముత్తుం సంజీవరావు, పప్పుల నరసింహారావు, పప్పుల ప్రసాద్, మెట్టు శ్రీను, దాదే రాము, గోపోజి రఘు, పగిడిపల్లి బాబు, పప్పుల తిరపయ్య, పిడతలు ఉపేందర్, పగిడిపల్లి అశోక్, మెట్టు రవి, మెట్టు మధు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మెట్టు వెంకటేశ్వర్లు, గండమల్ల సుందర్ రావు, ప్రముఖ వైద్యులు గంధసిరి లింగమూర్తి, జర్నలిస్టులు కూరపాటి విజయ్, కామల్ల వీరయ్య, గోపోజి రాజరత్నం, కమటం లక్ష్మణ్ భయ్యా, మల్లయ్య, దామల్ల భాస్కర్, ఉపేందర్, బాబురావు, గొర్రెపాటి రమేష్, పోలేపొంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో డి ఫార్మసీ విద్యార్థి మృతి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :

అనుమానాస్పద స్థితిలో డి ఫార్మసీ విద్యార్థి మృతి చెందిన ఘటన తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కిట్టు హెూటల్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది స్థానికుల సమాచారం ప్రకారం ఖమ్మం దానవాయిగూడెం 59 వ డివిజన్ చెందిన గుగులోతు తరుణ్ 21 సంవత్సరాల మృతదేహాన్ని స్థానికులు గుర్తించినట్లు సమాచారం తరుణ్ మహబూబాద్



జిల్లా మరిపెడ బంగ్లాకు వెళ్లి వస్తుండగా రాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్నదా మరి ఏమైనా కారణం ఉందా తెలియాల్సి ఉంది తరుణ్ మృతదేహం ఒక దగ్గర తరుణ్ నడిపిన ద్విచక్ర వాహనం మరొక దగ్గర ఉంది తరుణ్ మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి తరుణ్ మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తరుణ్ మృతి ప్రమాదమా మరి ఏవైనా కారణాలు ఉన్నాయా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు

ప్రజాజ్యోతి మెదక్ పాపన్నపేట : అమ్మా దీవించు తల్లి అంటు గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ లకు ఆదివారం నాడు ఘనంగా బోనాలు సమర్పించారు. పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామం లో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా మాతా 5 వ వార్షికోత్సవము పురస్కరించుకొని



పసుపు కుంకుమ లతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలను ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకొని ప్రధాన విధుల గుండా ఊరేగించారు. శివ సత్తుల పూనకలు, యువకుల నృత్యాలు, బాజా భజంత్రి ల ఊరేగించి బోనాలను అమ్మవార్లకు సమర్పించారు.కాగా ఉదయం నుండి గ్రామం లోని ప్రజలు, మహిళలు అమ్మ వార్లకు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు రామాగౌడ్, కిష్టాగౌడ్, మాజీ ఉప సర్పంచ్ పోతాగౌడ్, భాలాగౌడ్, శంకర్ గౌడ్, వెంకట్ గౌడ్, రాము గౌడ్, సత్యనారాయణ గౌడ్,నర్సిములు గౌడ్, కిరణ్ గౌడ్, శరన్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## చిన్ననాటి స్నేహితులు... ఆత్మీయ పలకరింపులు

**ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**
**సంబరంగా సాగిన రజతోత్సవ వేడుకలు**

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని పాతికేళ్ల జీవిత ప్రయాణం తర్వాత 1999 - 2000 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం కలుసుకొని ఆత్మీయ పలకరింపులు, ఆనందోత్సాహాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 10వ తరగతి పూర్తి చేసి 25 ఏళ్లయినా సందర్భంగా రజతోత్సవ సంబరాలు చేసుకొని విద్య నేర్పిన గురువులకి సన్మానం చేసి గౌరవించుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు




దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన చిలిపి అల్లరి పనులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నూనె కుమార్ యాదవ్, ఆరేపల్లె మహాదేవ్, కాట రమేష్, ఆరేపల్లె రమేష్, చిలుముల రామ్ మోహన్, గోపాల, కిషన్, మోతుకు శ్రీను, కోణం చంద్రం, పద్మ, లత, భాగ్య, సంధ్య, స్వప్న, గౌరీశ్వరి, నిర్మల, అన్నపూర్ణ, ధన లక్ష్మీ, బల్ లక్మి తో పాటు సుమారు100 మంది కి పైన విద్యార్థులు, చదువు చెప్పిన గురువులు పాల్గొన్నారు

## జర్నలిస్టు చందు నాయక్ కు, సేవ ఉగాది పురస్కారం అందజేత

అచ్చంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)
వివిధ సామాజిక రంగాలలో సేవలు అందిస్తున్న అచ్చంపేట జర్నలిస్టు చందునాయక్ కు ఆదివారం హైదరాబాదులో ఉగాది పురస్కారం అందజేశారు. పేరుగాంచిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా రంగాలలో సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా



నిలుస్తున్న వారిలో 40 మందిని గుర్తించి బేగంపేట టూరిజం ప్లాజా నందు ఉగాది పురస్కారాలు -2024 అందజేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి పెరుగు శ్రీసుధా, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పొన్నూరు మదన్మోహన్, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంతం ఇతర ప్రముఖుల చేత అవార్డులు ప్రధానం చేశారు. విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అవార్డులు అందజేశారు. ఉగాది పురస్కారాల కోసం రెండు రాష్ట్రాల నుంచి 2500 దరఖాస్తులు చేసుకోగా వాటీలో నిష్ణాతులైన వారిలో 40 మందిని మాత్రమే గుర్తించి అవార్డుకు ఎంపిక చేశామని సంస్థ ఫౌండర్ సత్యవోల రాంబాబు తెలిపారు. జర్నలిజం, ఇన్సూరెన్స్ రంగంతో పాటు ఆయా సామాజిక సేవా రంగాలలో సొసైటీకి అందిస్తున్న సేవలను గుర్తించి ఇంతమంది ప్రముఖుల మధ్య తనకు అవార్డు ఇవ్వడం గర్వంగా ఉందని చందునాయక్ ఆనందం వ్యక్తం చేశారు. నా ఎదుగుదలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు రాంబాబుకు ధన్యవాదములు తెలియజేశారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి

**ఎంపీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా**
**కార్మికుల సమస్యలపై పోరాడుతాను**
**బి ఎన్ ఆర్ కే ఎస్ జిల్లా అధ్యక్షులు దుబాల శ్రీశైలం**

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ మల్లయ్య గార్డెన్ లో ఆదివారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన



సభ నిర్వహించారు.
ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దుబాల శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయి అన్నారు. అధ్యక్షునిగా గ్రామ గ్రామాన తిరిగి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తెలుసుకున్నానన్నారు. కానీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. కేవలం రాజకీయ అవసరాల కోసమే కార్మికులను వాడుకుంటున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం తను నిరంతరం పోరాటం చేస్తానన్నారు. కార్మికులు రాజకీయాలలోకి రావొద్దా అని ప్రశ్నించారు? కార్మికుల పక్షాన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. కార్మికులందరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి , హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలశౌరి, సెంట్రింగ్ గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, టౌన్ సెక్రటరీ కొత్త కనకయ్య, వివిధ మండలాల అధ్యక్షులు జక్కుల కిషన్, కనకయ్య, నర్సింలు, చంద్రం , ముకుందం, బాబు, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమ నేత పోల్కంపల్లికి ఘన నివాళులు

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక (కుకునూరు పల్లి): తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, మండలంలోని ప్రజలను ఉద్యమం వైపు అడుగులు వేసేలా చేసి, గ్రామ శాఖ అధ్యక్షునిగా ఉమ్మడి కొండపాక మండల కేసీఆర్ గా పేరు పొంది అందరి మన్నలను అందుకున్నారని తెలిపారు. భౌతికంగా ఆయన ఇక్కడ లేకపోయినా ఆయన పేరు ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచే ఉ





కుకునూరు పల్లి మండల ప్రజల గుండెల్లో చిర స్థాయి ముద్ర వేసుకున్న నేత పోల్కంపల్లి యాదగిరి అని, ఆయన లేని లోటు తీర్చడం చాల కష్టమని ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిలు అన్నారు. ఆదివారం కుకునూరు పల్లి మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆయన వర్ధంతి సభ కు వారు వేరు వేరుగా హాజరై పోల్కం పల్లి యాదగిరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొల్కం పల్లి యాదగిరి అనుక్షణం ప్రజలతో మమేకమై, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకున్న గొప్ప నేత అని, ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజల కోసం నిత్యం ఆలోచించే వారని, ంటుందని, ఆయన పేరు మీద పి.ఎన్.ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం చాలా గొప్పదని ఆయన కుమారుడు పోల్కమ్ పల్లి నరేందర్ ను అభినందించారు. ఆయన కోడలు, మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ఏర్పాటు చేసిన యాదగిరి విగ్రహానికి నివాళి అర్పించి, విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి వెడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రైతు బంధు మండల మాజీ కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అద్యక్షులు వాసరీ లింగారావు, నాయకులు సంపత్, అజిముద్దీన్, కర్ణాకర్ పలు మండలాల నేతలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు**

కల్వకుర్తి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బ్లడ్ క్యాంపు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం బ్లడ్ క్యాంపు అన్నదానం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి గొప్ప మహానేతగా ఎదిగిన డాక్టర్ బాబాసాహెబ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క హక్కుల కోసం పోరాడి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు ఆ మహనీయుని



అడుగుజాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, విజయ్ కుమార్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, గ్రామ నాయకులు శ్రీధర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, శేషి రెడ్డి, సుధాకర్ రెడ్డి, తాండ్ర వెంకటయ్య, రామాంజనేయులు ,ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు పెరమళ్ళ రమేష్, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, గౌసుద్దీన్, దున్న భాస్కర్, యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశ ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్


మానవపాడు, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14.
జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రంలోని.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న బాలింతలకు పేషెంట్లకు, ఆపిల్, అరటి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ సభ్యుడు జే ఈరన్న మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. భారతదేశంలో యుగయుగాలు వస్తున్న దురాచారాలను ఎప్పుడో 1891 లో పుట్టిన వ్యక్తి మార్చాడంటే, ఇప్పటికీ ఆయన స్ఫూర్తి ఈ దేశంలో కొనసాగుతుందంటే ఆ వ్యక్తి ఎంత శక్తివంతుడై ఉండాలో మనమంతా ఆలోచించాలని చెప్పారు. మనుస్మృతి ఆచారాలను సమాధి చేసిన ఘనత బిఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని సూచించారు. అంబేద్కర్ సాగించిన విద్యాప్రాయణం నేటి యువతకు మార్గదర్శకమన్నారు.



న్యూయార్క్ లో ఎంఏ పీహెచ్డీ పూర్తి చేశారంటే ఆయన సంకల్పం ఎంత గొప్పదై ఉంటుందో మనమంతా తెలుసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని నేటి యువతకు సూచనలు చేశారు. మరియు ఈ సందర్భంగా దేశంలో మొదటిసారిగా అంబేద్కర్ కు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది ఓయూ అని తెలిపారు.21 ఏళ్లపాటు ప్రపంచ మతాల గురించి లోతుగా అధ్యయనం చేశాడని గుర్తు చేశారు. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మ్యూజియం గా మార్చారని తెలిపారు. స్వాతంత్రం వచ్చే నాటికి ఆయన దేశంలోనే అత్యంత విద్యావంతుడని గుర్తు చేశారు. అంబేద్కర్ 64 సబ్జెక్టుల్లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వి రాంబాబు, వి గోవిందు,జే క్రాంతి కుమార్, టైలర్ రఫీ, వి భాస్కర్,జే సుంకన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

మనోహరాబాద్, ఏప్రిల్14 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలో ఆయా గ్రామాలలో 133 వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం.ఎస్ సి ఆర్ ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండల మాల మహానాడు అధ్యక్షులు మరాఠీ రాజు దండుపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మరాటి రాజు మాట్లాడుతూ



బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో గొప్ప మహానీయుడు రాజ్యాంగాన్ని రచించి ప్రజలు స్వేచ్ఛగా బ్రతికేలా ఎంతో కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షుడు మరాఠీ సురేష్, ఉపాధ్యక్షులు బంగారు రాజు, మరాఠి నరేందర్, చంద్రం, మల్లేష్, ఎస్ సి ఆర్ పి ఎస్

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపిన గోపాల్ దీన్నే యువకులు

**అగ్రవర్ణ వివక్షను అడుగడుగున చెండాడిన ప్రచండ యోధుడు**

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గ్రామం అంత ర్యాల తిరిగి అంబేద్కర్ పటానికి పూలమాలవేసి ఘనంగా జరిపిన యువకులు.అంబేద్కర్ చేసినటువంటి త్యాగాలను బట్టి యువకులు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భార్యా పిల్లల కన్నా భావి భారత విముక్త సమాజమే మిన్నగా తలిచి పోరుజేసిన స్వతంత్ర సేనాని. మహద్ చెరువు పోరాట సత్యాగ్రహంతో అగ్ర అహంకారుల ముచ్చెమటలు పట్టించి మంచినీళ్లు ఎక్కడున్నా మనుషులందరివని దానవాగ్రకులజులకు మొట్టికాయ వేసి మానవత్వం చాటిన మాననీయుడు. కుల నిర్మూలనే సకల జాడ్యాల సంహరణకు సరైన మార్గమని చాటిచెప్పిన ధన్యజీవి.సామాజిక వెనుకబాటు తనం కొంతమేరకైనా పారదోలే





ప్రయత్నంలో భాగంగా రిజర్వేషన్ లు ప్రతిపాదించి మన ఆత్మ గౌరవం,పెంచి అసమాన సమాజ దొంతరలు కూల్చ ప్రయత్నించిన ధైర్యశాలి.ఓటు హక్కును కొందరే మూట గట్టుకోకుండా సార్వజనీనం చేసిన సాహసోపేతుడు,సభయినా సమావేశమైన, రౌండ్ టేబులైనా రచ్చ కట్టయిన,ఇంటైన బయటయిన,బడుగు బాధల ఏకరువే ఏకైక లక్ష్యం వాటి నివారణే ఆయన అంతిమ ఆలోచన.మన కోసమె జన్మించిన జగద్విఖ్యాతుడు మన భీంరావు అంబేద్కర్. ఆయన జయంతి మనందరికీ పండుగ.ఆ మహానుభావుడు ధారపోసిన ఆయన కష్టార్జితమైన రాజ్యాంగ సక్రమ అమలుకై ఉద్యుక్తులు కావడమే ఆ దార్శనికునికి మనమిచ్చే నిజమైన నివాళి మనకోసం ఒరిగిన ఆ సమతా మానవుడి భావజాలాన్ని పదిమందికి పంచడమే మనముందున్న కర్తవ్యం. ఆ కర్తవ్య నిర్వహణకై మనమంతా అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతిన పూనుదాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.అంబేద్కర్ యువ నాయకులు.సల్మాన్. గోపాల్ ,రాజు,సతీష్ ,మహేష్, వెంకటేష్.పవన్, ఏసేపు, దయాకర్,యశ్వంత్,నవీన్. సందీప్.చింటూ.ప్రవీణ్, రవి,శాంతి, పేతురు,చింటూ శాలెం,గ్రామ పెద్దలు సుందరాజు.ప్రభుదాస్, రాముడు.రాజు.యాకోబు.ఈ మనేలు, భాస్కర్,రాముడు.బజారి. పిల్లలు తదితరులు పాల్గొ ని విజయవంతం చేయడం జరిగింది.

## అమరవాయి లో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మానవపాడు, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14.
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడుమండలం అమరవవాయి గ్రామం లో విగ్రహదాత మాజీ సర్పంచ్ బి. కాంతారెడ్డి ఆధ్వర్యంలో, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భగా విగ్రహదాత మాజీ సర్పంచ్ బి.కాంతా రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల



ఆశాజ్యోతి ఆర్థికవేత్త ,న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు అని కొనియాడారు. ప్రజల హక్కుల కొరకు పోరాడి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమం లో కేవీపీస్ రాజు వేల్పుల రవి, జెగ్గుల ప్రసాద్, హెచ్.కుర్మన్న,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967